ప్రజావీక్షణం దినపత్రిక
విలేకర్లు కావలెను
అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ విలువలతో కూడిన జీవన శైలిలో
ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ
ప్రజల పక్షాన నిలబడాలని అనుకుంటున్నారా.?
బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా.?
అయితే రండి.. అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..
తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా
జిల్లాలు, మండలాల వారీగా నిబద్ధతతో
పని చేసే విలేకరులు కావలెను
PJV ప్రజా వీక్షణం టీవి
9866330400


# ప్రజావీక్షణం

దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్


PJV ప్రజా వీక్షణం టీవి
Subscribe

www.prajaveekshanam.in సంపుటి:16 సంచిక :204 18 గురువారం, జూన్ 2026 పేజీలు : 12 వెల:రూ.2/-


Published from : Vijayawada, Krishna, Guntur, Kakinada, Vishakhapatnam, Vijayanagaram, Prakasham, Kadapa, Kurnool, Tirupathi, Anantapur, East Godavari, West Godavari

## యోగా దినోత్సవాన్ని ప్రజా ఉద్యమంగా మార్చాలి

- 21 యోగా దినోత్సవానికి పటిష్టంగా ఏర్పాట్లు చేయాలి
- అధికారులతో సమీక్షలో సిఎం చంద్రబాబు సూచన

**అమరావతి,జూన్17 (ప్రజా వీక్షణం)**

అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను వేగవంతం చేయాలని ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు అధికారులను ఆదేశించారు. జూన్ 21న రాష్ట్ర వ్యాప్తంగా జరిగే యోగా దినోత్సవ కార్యక్రమాలను సమన్వయంతో, ఘనంగా నిర్వహించేలా అన్ని శాఖలు సమష్టిగా పనిచేయాలని సూచించారు. సచివాలయంలో ముఖ్యమంత్రి అధ్యక్షతన 'యోగాంధ్ర -2026' ఏర్పాట్లపై బుధవారం ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం జరిగింది.








# ప్రభుత్వ పాఠశాలల్లో చదవటం నామోషీ కాదు

- ఆ భావన నుంచి అంతా బయటపడితే మంచిది
- ఇక్కడే మట్టిలో మాణిక్యాలను వెలికితీస్తాం
- సర్కార్ బడుల నుంచే ఐఎఎస్,ఐపిఎస్‌లు వచ్చారు
- అందరికీ విద్య లక్ష్యంగా తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు
- కులమతాలకు అతీతంగా విద్య అందించాలన్న లక్ష్యం

**ఆరుట్లలో రూ.15 కోట్లతో అంతర్జాతీయ ప్రమాణాలతో తెలంగాణ పబ్లిక్ స్కూల్‌స్కూల్‌ను ప్రారంభించిన సిఎం రేవంత్ రెడ్డి**

**రంగారెడ్డి,జూన్17 (ప్రజా వీక్షణం)**

ప్రభుత్వ పాఠశాలల ద్వారా మట్టిలో మాణిక్యాలను వెలికితీస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సమాజంలో అసమానతలు పోవాలంటే అందరికీ నాణ్యమైన విద్య అవసరమని చెప్పుకొచ్చారు. ప్రభుత్వ బడుల్లో చదివి ఐఏఎస్, ఐపీఎస్, సీఎంలు అయినవాళు ఉన్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదవటం నామోషీ అనే ఆలోచన పోవాలని అన్నారు. బుధవారం రంగారెడ్డి జిల్లాలోని ఆరుట్లలో తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను సీఎం ప్రారంభించారు. ఆరుట్లలో రూ.15 కోట్లతో అంతర్జాతీయ ప్రమాణాలతో ఏర్పాటు చేసిన తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను సీఎం ప్రారంభించారు.

మిగతా 2 లో

## గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి లక్ష్యంగా కృషి

- కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పాయం



2 లో

నీట్ పరీక్ష రాసే విద్యార్థులకు

## శుభవార్త

- రాష్ట్రవ్యాప్తంగా ఉచితంగా బస్సు ప్రయాణం
- రవాణామంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి

2 లో



## యూపిలో ఘోర రోడ్డు ప్రమాదం

ట్రాక్టర్‌ను ఢీకొన్న ఈ రిక్షా

ఆరుగురు మహిళలు దుర్మరణం

**లక్నో,జూన్17 (ప్రజా వీక్షణం)**

ఉత్తర ప్రదేశ్‌లోని బదౌన్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఒక ఈ రిక్షా.. ఎదురుగా వస్తున్న ట్రాక్టర్‌ను ఢీకొంది. ఈ ఘటనలో ఆరుగురు మహిళలు మరణించగా, మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు.

## రెండోవిడతలో గుడిసువాసులకు ప్రాధాన్యం

- 75 వేల గుడిసెవాసుల దరఖాస్తులపై క్షేత్రస్థాయి పరిశీలన
- గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**హైదరాబాద్,జూన్17 (ప్రజా వీక్షణం)**

ఇందిరమ్మ ఇళ్ల రెండో విడతలో గుడిసె వాసులకే తొలి ప్రాధాన్యం ఇస్తామని తెలంగాణ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. బుధవారం హైదరాబాద్‌లో ఇందిరమ్మ ఇళ్లపై గృహ నిర్మాణ శాఖ ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు.



## రాష్ట్రంలో సంక్షేమం లేదు.. అంతా సంక్షోభమే

- దండుపాళ్యం బ్యాచ్ రాష్ట్రాన్ని దోచుకుంటోంది
- జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నా అభివృద్ధి సున్నా
- ఎప్పుడు ఎన్నికలు వచ్చినా కెసిఆర్ మళ్లీ సిఎం
- సర్‌పై కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాల్సిందే

పాలేరు నియోజకవరన్గ బూత్ కార్యకర్తల భేటీలో కెటిఆర్



2 లో

## సైబర్ నేరస్థులు పరాన్న జీవులు

- ప్రజలను మోసగించే వారు సమాజానికి చేటు
- అలాంటివారు జైల్లో ఉండడమే కరెక్ట్
- సుప్రీం ధర్మాసనం కీలక వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ,జూన్17 (ప్రజా వీక్షణం)**



సైబర్ నేరస్థులు అమాయక ప్రజలను మోసంచేసి కోట్లాది రూపాయలు కాజేసే పరాన్న జీవులని సుప్రీంకోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేసింది. ఇలాంటి నేరాలకు పాల్పడుతున్న వారిపై చట్టాలను మరింత కఠినతరం చేయాల్సిన అవసరముందని అభిప్రాయపడింది. ఈ మేరకు ఓ సైబర్ ఫ్రాడ్ కేసులో నిందితుడికి బెయిల్ నిరాకరించి, ఆ పిటిషన్‌ను తిరస్కరిస్తూ ఈ వ్యాఖ్యలు చేసింది న్యాయస్థానం.

## 2వేల కోట్ల బడ్జెట్ లేకుండా అంత స్కామ్ సాధ్యమా

- హరీష్ వ్యాఖ్యలపై పొన్నం ఆగ్రహం

**హైదరాబాద్,జూన్17 (ప్రజా వీక్షణం)**

తెలంగాణ గురుకుల పాఠశాలల టెండర్లలో రూ.2,000 కోట్ల భారీ కుంభకోణం జరిగిందంటూ బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్‌రావు చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. ఈ వ్యాఖ్యలపై రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ఘాటుగా స్పందించారు. సంక్షేమ శాఖల్లో మొత్తం టెండర్ల విలువే రూ.2 వేల కోట్లు లేనప్పుడు, అంత మొత్తంలో స్కాం జరిగిందని ఎలా అంటారుని మంత్రి పొన్నం ప్రశ్నించారు.



## టెలిగ్రామ్ యాప్ నిషేధం బుర్రతక్కువ పని

- కేంద్రం తీరుపై మండిపడ్డ రాహుల్, కేజ్రీవాల్

**న్యూఢిల్లీ,జూన్17 (ప్రజా వీక్షణం)**



నీట్-యూజీ రీ-ఎగ్జామ్ నేపథ్యంలో టెలిగ్రామ్ యాప్‌ను తాత్కాలికంగా నిషేధించాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయం వివాదాన్ని రేకెత్తించింది. కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ సహా ప్రతిపక్ష నాయకులు ఈ చర్యను తీవ్రంగా విమర్శించారు.

ప్రజావీక్షణం దినపత్రిక
ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

# సంపాదకీయం

## విద్యార్థులకు నీట్ కటకటలు !

నీట్ ఏ ముహూర్తాన ప్రవేశ పెట్టారో కానీ ఎప్పుడూ సవ్యంగా సాగడం లేదు. ఈ నెల 21 తిరిగి నీట్ నిర్వహించబోతున్నారు. ఈ క్రమంలో పరీక్షాపత్రం సిద్ధం చేసిన వారిని రహస్య ప్రాంతంలో విడిది చేయించారు. వారికి ఫోన్, టివి లాంటివి అందుబాటులో లేకుండా రహస్యంగానే ఉంచారు. గతంలో ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం ఎంసెట్ నిర్వహించుకున్నప్పుడు ఎక్కడా లోపాలు లేవు. సాఫీగా ఎంసెట్ జరిగింది. మెడికల్ కాలేజీల్లో అడ్మిషన్లు సాఫీగా సాగాయి. కానీ ఎప్పుడైతే జాతీయ స్థాయిలో నీట్ ప్రవేశ పెట్టాక గందరగోళం, పేపర్ లీక్‌లు సర్వసాధరణంగా మారింది. తాజాగా మరోమారు పేపర్ లీక్ కావడంతో ఈ నెల 21వ తేదీన తిరిగి పరీక్షను నిర్వహించబోతున్నారు. ఇప్పుడు ప్రధాని కార్యాలయం స్వయంగా పర్యవేక్షించడం చూస్తున్నాం. హెలికాప్టర్లు, విమానాలు, సిఆర్‌పిఎఫ్ బలగాల రక్షణలో పరీక్ష నిర్వహించ బోతున్నారు. నిజానికి పరీక్షకు ప్రిపేర్ అయి గతంలోనే రాసిన అనేకమంది ఇప్పుడు తమ భవిష్యత్ ఎలా ఉంటుందో అన్న గందరగోళంలో పడ్డారు. మానసికంగా వారు ఒత్తడికి గురవుతున్నారు. యూపిపిఎస్సీ పరీక్షను సక్రమంగా నిర్వహిస్తున్నప్పుడు నీట్ పరీక్షను ఎన్‌టిఎ ఎందుకు సరిగా నిర్వహించడం లేదని సుప్రీం కోర్టు గతంలోనే మొట్టి కాయలు వేసింది. నీట్ పరీక్షను పక్కాగా నిర్వహించడంలో విఫలం అయిన ఎన్‌టిఎపై చర్యలు తీసుకోకుండా విద్యార్థులపై ఒత్తిడి పెంచుతున్న తీరు సమస్యగా మారింది. ఇకపోతే 21న పరీక్షకు హాజరవుతున్న విద్యార్థులు నీట్–యూజీ పరీక్ష అడ్మిట్‌కార్డుల డౌన్‌లోడింగ్ ప్రక్రియలో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అడ్మిట్‌కార్డులు నీట్ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయని ఆ పరీక్షను నిర్వహించే 'నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ' (ఎన్‌టీఏ) ఆదివారం ప్రకటించగానే.. విద్యార్థులు భారీ సంఖ్యలో వెబ్‌సైట్‌ను సందర్శించారు. అయితే, పోర్టల్ తెరుచుకోవటానికి చాలా సమయం పడుతోందని, మధ్యలోనే నిలిచిపోతోందని, టైమ్‌ఔట్ ఎర్రర్స్‌ని చూపిస్తోందని అనేక మంది సోషల్ మీడియాలో పేర్కొన్నారు. నీట్ పేపర్ లీకేజీ, పరీక్షకు మళ్లీ సన్నద్ధం కావటంలో ఇప్పటికే తాము తీవ్రమైన మానసిక ఒత్తిడిలో ఉంటే.. ఈ సమస్యలు ఏమిటని అసహనం వ్యక్తం చేశారు. అడ్మిట్‌కార్డుల విషయంలో ఈ పరిస్థితి ఉంటే.. ఫీజు రిఫండ్ అంశంలోనూ సమస్యలు తలెత్తాయని తెలిపారు. రిఫండ్ కోసం తమ బ్యాంకు ఖాతా వివరాలు సమర్పించిన తర్వాత కూడా.. వివరాలు ఇవ్వలేదంటూ వెబ్‌సైట్‌లో కనిపించిందని పలువురు వెల్లడించారు. మరికొందరు, తమకు తెలియకుండా.. రిఫండ్ అవసరం లేదనే ఆప్షన్‌ను సెలక్ట్ చేశామని, రిఫండ్ కోసం ఈ ఆప్షన్‌ను ఎడిట్ చేసుకునే అవకాశం కల్పించాలని ఎన్‌టీఏకు విజ్ఞప్తులు చేశారు. అడ్మిట్‌కార్డుల కోసం ప్రత్యామ్నాయ విధానాలను కూడా అందుబాటులో ఉంచాలని, బ్యాంకుఖాతాల ధ్రువీకరణ ప్రక్రియను సులభతరం చేయాలని పలువురు ఎన్‌టీఏకు సూచించారు. కాగా, ఈ ఫిర్యాదులపై ఎన్‌టీఏ సోమవారం స్పందిస్తూ.. విద్యార్థులు భారీ సంఖ్యలో సందర్శించటం వల్ల తమ సర్వర్లలో సాంకేతిక సమస్యలు తలెత్తాయని, వాటిని సరిదిద్దటానికి నిపుణులు పని చేస్తున్నారని పేర్కొంది. ఇప్పటికే 4 లక్షల మంది విద్యార్థులు అడ్మిట్ కార్డులను డౌన్‌లోడ్ చేసుకున్నట్లు తెలిపింది. పేపర్ లీకేజీ, తిరిగి పరీక్ష నిర్వహణ నేపథ్యంలో నీట్ విద్యార్థులకు ఫీజును రిఫండ్ చేస్తామని ఎన్‌టీఏ ప్రకటించిన విషయం తెలిసిందే. ఇదే అదునుగా.. ఓ సైబర్ నేరస్థుడు రిఫండ్‌ల మొత్తాన్ని తన ఖాతాకు మళ్లించుకున్నాడు. బిహార్‌లోని గయ జిల్లాకు చెందిన 19 ఏళ్ల నవీన్ యాదవ్ అనే వ్యక్తి నీట్ పోర్టల్‌లో నమోదు చేసుకున్న 150 మంది విద్యార్థుల అకౌంట్లను హ్యాక్ చేశాడు. రిఫండ్ కోసం ఆయా విద్యార్థులు ఇచ్చిన బ్యాంకు ఖాతాల వివరాల స్థానంలో తన బ్యాంకు ఖాతా వివరాలను నమోదు చేశాడు. తద్వారా ఒక్కో విద్యార్థికి రూ.1700 చొప్పున వచ్చిన రిఫండ్ మొత్తాన్ని తన ఖాతాకు మళ్లించాడు. దీనిపై ఓ విద్యార్థి తండ్రి నుంచి వచ్చిన ఫిర్యాదు మేరకు గుజరాత్‌లోని అహ్మదాబాద్ సైబర్ క్రైం బ్రాంచ్ పోలీసులు దర్యాప్తు చేయగా.. అసలు విషయం బయటపడింది. నవీన్ యాదవ్‌ను పోలీసులు అరెస్టు చేశారు. మరోవైపు, నీట్ రీఎగ్జామ్ ప్రశ్నపత్రాలను అమ్ముతామంటూ విద్యార్థులు, తల్లిదండ్రులతో బేరసారాలు సాగిస్తున్న రాజస్థాన్‌కు చెందిన సుమేర్‌సింగ్ మీనా, ఆకాశ్‌మీనా అనే ఇద్దరు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు. టెలిగ్రాం ఛానళ్ల ద్వారా వీరు నీట్ ప్రశ్నపత్రాల గురించి ప్రచారం చేశారని, రూ.1.5 కోట్ల మేర లావాదేవీలు జరిపారని వెల్లడైంది. ఇదిలావుంటే ఈ గందరగోళం నేపథ్యంలో ఒక పరీక్ష నిర్వణకు ఇంతగా హంగామా ఎందుకని తమిళనాడు బిజెపి మాజీ అధ్యక్షుడు, విశ్రాంత పోలీస్ అధికారి అన్నామలై ప్రశ్నించారు. పోలీసులు, హెలికాప్టర్ల వినియోగం వంటివన్నీ చేయడం, ప్రధాని కార్యాలయం సమీక్షించడం వంటివి వైఫల్యాలను ఎత్తి చూపుతున్నాయని అన్నారు. నీట్ పరీక్ష విషయంలో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ వైఫల్యాలపై సమీక్షించాలి.

# ప్రభుత్వ పాఠశాలల్లో చదవటం నామోషీ కాదు

మొదటిపేజీ తరువాయి

స్కూల్‌లో డిజిటల్ క్లాస్‌రూమ్స్, లైబ్రరీ, ల్యాబ్స్, అత్యాధునిక కిచెన్, డైనింగ్ హాల్‌ను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి అల్పాహారం తిన్నారు. ఆహ్లాదకరంగా ఏర్పాటు చేసిన మైదానంలో సరదాగా విద్యార్థులతో ఫుట్‌బాల్ ఆడారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ స్కూల్‌ను సర్కార్ నిర్మించింది. స్కూల్ ప్రారంభోత్సవం సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం మాట్లాడుతూ.. ఆరుట్ల పాఠశాలను పైలట్ ప్రాజెక్టుగా నిర్మించామని తెలిపారు. విద్యాశాఖపై ప్రభుత్వం రూ.27 వేల కోట్లు ఖర్చు చేస్తోందని వెల్లడించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యపై తల్లిదండ్రులకు అపోహలు ఉన్నాయని.. అందరి అపోహలు తొలగించేందుకే తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. విద్యా వ్యవస్థను ప్రక్షాళన చేసేందుకే విద్యా కమిషన్ వేశామని ముఖ్యమంత్రి తెలిపారు. విద్య మాత్రమే మన జీవితాలను సమూలంగా మార్చగలదన్నారు. విద్య ఖర్చు కాదని.. పెట్టుబడి అని చెప్పుకొచ్చారు. విద్యతో సమాజంలో మార్పు తీసుకురావాలని ప్రయత్నిస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వం వర్గానికొక స్కూల్ పెట్టి కుల వ్యవస్థను ప్రోత్సహించిందని సీఎం విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అంటూ కులానికొక స్కూల్ పెట్టారన్నారు. కుల వ్యవస్థను నిర్మూలించేందుకే ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు నిర్మిస్తున్నామని వివరించారు. మెస్సీని హైదరాబాద్‌కు తీసుకువస్తే విమర్శలు చేశారని.. క్రీడాకారుల్లో స్ఫూర్తి నింపేందుకే మెస్సీని తీసుకువచ్చామని తెలిపారు. మెస్సీ.. డ్రగ్స్ ముఠా లీడర్ కాదని, ఆర్థిక నేరగాడు కాదన్నారు. గత ప్రభుత్వం యూనిఫామ్‌లు ఇస్తే.. నెల రోజులకే చిరిగి పోయాయని విమర్శిస్తూ.. ఈ ప్రభుత్వం నాణ్యమైన వస్తువులతో విద్యా కిట్ ఇస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలోని 27 లక్షల మంది విద్యార్థులకు తెలంగాణ పబ్లిక్ స్కూల్ స్ఫూర్తినిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. సమాజంలో అసమానతలు పోవాలంటే అందరికీ నాణ్యమైన విద్య అవసరం అన్నారు. త్వరలోనే యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీని ప్రారంభిస్తాం. క్రీడాకారుల్లో స్ఫూర్తి నింపేందుకు మెస్సీని హైదరాబాద్‌కు తీసుకొస్తే విమర్శలు చేశారు. విద్యాకిట్ల పంపిణీ కోసం రూ.680 కోట్లతో టెండర్లు పిలిచాం. రూ.680 కోట్ల టెండర్లలో రూ.2వేల కోట్ల స్కామ్ జరిగిందని ఒకాయన అంటున్నారు.. ఎలా సాధ్యమో చెప్పాలి. విద్యారంగంలో తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలుపుతాం' అని సీఎం అన్నారు. ప్రైవేటు పాఠశాలలకు ఏమాత్రం తీసిపోని విధంగా పేద విద్యార్థులకు నాణ్యమైన ఉచిత విద్యను అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన తెలంగాణ పబ్లిక్ స్కూల్విద్యా రంగంలో కొత్త అధ్యాయానికి నాంది పలికిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ విద్యా నమూనా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 25 లక్షల మంది విద్యార్థులకు స్ఫూర్తినిస్తుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.3 లక్షల కోట్ల బడ్జెట్‌లో విద్యాశాఖ కోసం రూ.8,500 కోట్లను కేటాయించిందని ఆయన వెల్లడించారు. విద్యారంగాన్ని మరింత బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివితే ఉద్యోగాలు రావన్న అపోహలు పేద ప్రజల్లో ఉన్నాయని, ఆ నమ్మకాన్ని తొలగించేందుకే తెలంగాణ పబ్లిక్ స్కూల్స్‌ను ఏర్పాటు చేశామని సీఎం వివరించారు. విద్యా కమిషన్ వివిధ జిల్లాలు, రాష్ట్రాలు, దేశాలను సందర్శించి రూపొందించిన నివేదిక ఆధారంగానే ఈ కొత్త విద్యా విధానాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చెప్పిన 'దేశ భవిష్యత్ తరగతి గదుల్లోనే ఉంది' అనే భావనను స్ఫూర్తిగా తీసుకుని విద్యా రంగంలో మార్పులు తీసుకొస్తున్నామని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. విద్య ద్వారానే సమాజంలో సమూల మార్పు సాధ్యమవుతుందని, అందుకే విద్యా వ్యవస్థపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని చెప్పారు. ఆరుట్ల టీపీఎస్‌లో ఇప్పటికే 1,814 మంది విద్యార్థులు చేరారని సీఎం తెలిపారు. భారీగా దరఖాస్తులు రావడంతో అడ్మిషన్లు లేవని బోర్డు పెట్టాల్సిన పరిస్థితి వచ్చిందని చెప్పారు. ఈ విజయానికి అక్కడి ఉపాధ్యాయుల కృషే కారణమని, వారు రాష్ట్రానికి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. తాను కూడా గ్రామీణ ప్రాంతంలోని ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకున్నానని సీఎం గుర్తు చేసుకున్నారు. ఆరో తరగతి చదవడానికి రోజూ ఆరు కిలోమీటర్లు నడిచి వెళ్లేవాడినని చెప్పారు. తమ కుటుంబం ఆర్థికంగా బాగానే ఉన్నప్పటికీ చదువుకున్నవారు లేరని, 17 ఏళ్ల వయస్సులోనే రాజకీయాల్లోకి వచ్చానని వివరించారు. దేశ ప్రధానులు, రాష్ట్ర ముఖ్యమంత్రులు సహా ఎన్నో ప్రముఖులు ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివి ఉన్నత స్థానాలకు చేరుకున్నారని ఆయన పేర్కొన్నారు. సమాజంలో కులాల మధ్య గోడలు నిర్మిస్తున్నారని, ఆ గోడలను కూల్చాలనే ఉద్దేశంతో అన్ని వర్గాల పిల్లలు కలిసి చదివేలా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్‌ను నిర్మిస్తున్నామని సీఎం తెలిపారు. విద్య ద్వారా సమానత్వాన్ని పెంపొందించడం ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. విద్యతో పాటు క్రీడలకు కూడా ప్రాధాన్యం ఇస్తున్నామని రేవంత్ రెడ్డి తెలిపారు. 140 కోట్ల జనాభా ఉన్న దేశం ఒలింపిక్స్‌లో ఆశించిన స్థాయిలో పతకాలు సాధించలేకపోతోందని అన్నారు. ఇటీవల దక్షిణ కొరియాను సందర్శించి అక్కడి క్రీడా విధానాలను అధ్యయనం చేశానని చెప్పారు. 2034 నాటికి తెలంగాణ నుంచి ఒలింపిక్స్‌లో గోల్డ్ మెడల్ సాధించే క్రీడాకారులను తయారుచేయాలన్నదే తమ లక్ష్యమని పేర్కొన్నారు. రాజకీయ స్వార్థంతో కొందరు అభివృద్ధి కార్యక్రమాలను కూడా వ్యతిరేకిస్తున్నారని విమర్శించారు.

# గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి లక్ష్యంగా కృషి

మొదటిపేజీ తరువాయి

**భద్రాద్రి కొత్తగూడెం,జూన్17 (ప్రజా వీక్షణం)**

గ్రామీణ ప్రాంతాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారంర బూర్గంపహాడ్ మండలంలో పర్యటించిన ఆయన బూర్గంపహాడ్ మండల కేంద్రంలో రూ.65 లక్షల అంచనాతో నిర్మించ తలపెట్టిన సీసీ రోడ్లు, గ్రావెల్ రోడ్డు పనులకు ప్రజా ప్రతినిధులతో కలిసి ఆయన భూమి పూజ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామాల ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడంతో పాటు అభివృద్ధికి పాటుపడుతున్నామన్నారు. గ్రామాల్లో అంతర్గత రహదారుల్లో సీసీ రోడ్లు పూర్తయితే రవాణా సౌకర్యవంతం గా ఉంటుందన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామ పంచాయతీల్లో మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని, ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా పని చేస్తున్నట్లు తెలిపారు. మండల పరిధిలోని సారపాక వాసవీ ఫంక్షన్‌హాల్‌లో తాసీల్దార్ కేఆర్‌కే ప్రసాద్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొని 34 మంది లబ్దిదారులకు చెక్కులు అందించడంతో పాటు 25 మందికి రూ.13 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో పీఆర్ డీఈ పొదెం వెంకటేశ్వరరావు, ఏఈ చక్రధరాచారి, సర్పంచులు మందా నాగరాజు, బాదం వెంకటేశ్‌రెడ్డి, పోతినేని సూరమ్మ, సర్పా నాగమణి, లక్ష్మీపురం మాజీ ఉప సర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, మాజీ జడ్పీటీసీ బట్టా విజయ్ గాంధీ పాల్గొన్నారు.

# నీట్ పరీక్ష రాసే విద్యార్థులకు శుభవార్త

మొదటిపేజీ తరువాయి

**కరీంనగర్,జూన్17 (ప్రజా వీక్షణం)**

ఈనెల 21న నిర్వహించే నీట్ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తున్నట్లు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. విద్యార్థులు హాల్‌టిక్కెట్ చూపించి ఎక్కడికైనా ప్రయాణం చేయవచ్చన్నారు. రవాణా కోసం విద్యార్థులు ఇబ్బంది పడకుండా ఉండేందుకు ఈ నిర్ణయం తీసుకున్నామని అన్నారు. బుధవారం మంత్రులు లక్ష్మణ్ కుమార్, పొన్నం ప్రభాకర్ మానకొండూరు మండలం తిమ్మాపూర్ నుంచి కరీంనగర్ వరకు ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ అని మంత్రి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆర్టీసీలో ఉద్యోగాల సంఖ్య పెంచామని, ఆర్టీసీ కార్మికులకు అన్ని వసతులు కల్పించే విధంగా కృషి చేస్తున్నామని మంత్రి పొన్నం వివరించారు. ఆర్థికంగా మహిళలను బలోపేతం చేసేందుకు ఆర్టీసీ బస్సులకు యజమానులను చేశామని గుర్తు చేశారు. ఆర్టీసీలో మరిన్ని సేవలను తీసుకువచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఈనెల 21న జరిగే నీట్ పరీక్షలకు ఆర్టీసీ బస్సుల్లో విద్యార్థులు ఉచితంగా ప్రయాణించే అవకాశం కల్పించనున్నట్లు మంత్రి తెలిపారు.

# రాష్ట్రంలో సంక్షేమం లేదు..అంతా సంక్షోభమే

మొదటిపేజీ తరువాయి

**ఖమ్మం,జూన్17 (ప్రజా వీక్షణం)**

రాష్ట్రంలో సంక్షేమం లేదని.. ఎక్కడ చూసినా కూల్చివేతలే అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తెలంగాణలో రాక్షస పాలన సాగుతోందని ఆయన విమర్శించారు. దండుపాళ్యం ముఠాకు అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అయితే ఇక్కడ మంత్రులు ఆయనను మించిపోయారంటూ దుయ్యబట్టారు. రెవెన్యూ మంత్రి అవినీతికి హద్దు లేకుండా పోయిందని ఆరోపించారు. ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పర్యటించారు. పాలేరు నియోజకవర్గం వెంకటగిరిలో బూత్‌లెవల్ కార్యకర్తల శిక్షణా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. కేసీఆర్ ప్రాణాలకు తెగించి తెలంగాణ సాధించారని అన్నారు. కేసీఆర్ మళ్లీ రావాలని తెలంగాణ ప్రజలు కోరుతున్నారన్నారు. రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, తిరిగి కేసీఆర్ సీఎం కావడం ఖాయమని ఆ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. వ్యవసాయం సంక్షోభంలోకి పోతే పట్టించుకున్న దిక్కు లేదని కేటీఆర్ విమర్శించారు. ఆర్థిక మంత్రి కమీషన్లకు అక్రమాలకు అంతం లేదన్నారు. రాష్ట్రంలో రైతులు అష్టకష్టాలు పడుతున్నారని.. వారికి కనీసం యూరియా ఇచ్చే పరిస్థితి లేదని మాజీ మంత్రి అన్నారు. కేసీఆర్ చేసిన అప్పు..కాళేశ్వరం, భక్తరామదాసు, తెలంగాణ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసమని స్పష్టం చేశారు. పేద విద్యార్థుల కోసం మెడికల్ కళాశాలలు, నర్సింగ్ కళాశాలలు ఏర్పాటు చేశామని చెప్పుకొచ్చారు. బూత్‌ల వారీగా బలమైన కార్యకర్తల నిర్మాణం జరగాలని కేటీఆర్ అన్నారు. సర్ అంటే స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ అని.. దేశంలో ఇప్పటికి 13 సార్లు జరిగిందని.. ఇప్పుడు 14వ సారి అని తెలిపారు. సర్‌ను పట్టించుకోక పోతే నష్టం తప్పదన్నారు. ఈనెల 25 నుంచి వచ్చే నెల25 వరకూ ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. ప్రతి బూత్‌లో బీఆర్ఎస్ కార్యకర్తలు ప్రతి ఒక్క అంశాన్ని ప్రస్తావించాలని సూచించారు. ఇది చాలా కీలకమైన సమయమని, ఒక్క ఓటు కూడా పోకుండా చూసుకోవాలన్నారు. 'నిజాయతీగా ఎన్నికలు జరిగితే కేసీఆర్ ఈరోజు 100 సీట్లతో గెలుస్తారు.. నిజాయతీగా గెలవాలంటే మనం జాగ్రత్తగా ఉండాలి' అంటూ కార్యకర్తలకు కేటీఆర్ సూచించారు. జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నా జిల్లా ప్రజలకు ఒరిగిందేమి లేదన్నారు. దాచుకోవడం దోచుకోవడం తప్ప జిల్లా అభివృద్ధికి వారు పాటుపడిందేమి లేదని స్వార్థ ప్రయోజనాల కోసమే పాలన కొనసాగిస్తున్నారన్నారు. ఒక మంత్రి భూముల కబ్జాలకు పాల్పడుతుంటే, మరో మంత్రి వ్యవసాయ రంగాన్ని తీవ్ర సంక్షోభంలోకి నెట్టారన్నారు. ఇక ఆర్థిక మంత్రి రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని అస్తవ్యస్తం చేశారని విమర్శించారు. ప్రతిరోజు కేసీఆర్ అప్పులు చేశాడని మొరుగుతున్న నాయకులు ఎందుకు చేశారో బదులిచ్చారు. కేసీఆర్ చేసిన అప్పులకు రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి సజీవ సాక్షాలుగా ఉన్నాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నర ఏళ్లలో లక్షల కోట్లు అప్పుచేసి ఏమి అభివృద్ధి చేసిందో రాష్ట్ర ప్రజలందరూ చూస్తున్నారన్నారు. రాష్ట్ర రెవెన్యూ మంత్రి ఆలేరు ఎమ్మెల్యే పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి భూ దందాలకు పాల్పడుతూ అనేక అక్రమాలకు ఊతమిస్తున్నారన్నారు. ఇందుకు సంబంధించిన వీడియో దృశ్యాలను సభా వేదికపై ప్రదర్శించారు. మరికొద్ది రోజుల్లో ఎస్ ఐ ఆర్ ప్రక్రియ ప్రారంభం కాబోతున్న నేపథ్యంలో ప్రతి బిఎల్ఎ అప్రమత్తంగా ఉండాలన్నారు. అర్హత గల వ్యక్తుల ఓటర్లు తొలగించకుండా ఎలాంటి చర్యలు తీసుకోవాలో దిశా నిర్దేశర చేశారు. డిజిటల్ సభ్యత్వ నమోదులో యువత క్రియాశీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. జిల్లా పర్యటనకు వచ్చిన యువ నేత కేటీఆర్ కు అటు హెల్ప్ వద్ద ఇటు సభా ప్రాంగణం వద్ద కార్యకర్తలు నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీలు తక్కలపల్లి రవీందర్రావు, తాత మధుసూదన్, మాజీ ఎమ్మెల్యేలు మెచ్చ నాగేశ్వరరావు, తాటి వెంకటేశ్వర్లు, డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్, జిల్లా పరిషత్ మాజీ అధ్యక్షుడు లింగాల కమల్ రాజ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి, దిండిగాల రాజేందర్, మరికంటి ధనలక్ష్మి, పాలేరు నియోజకవర్గ నాలుగు మండలాల పార్టీ మాజీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, భాషపోయిన వీరన్న, పున్నం బ్రహ్మయ్య, వేముల వీరయ్య పాల్గొన్నారు.

# రైతు మహాసభలను జయప్రదం చేయండి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాజశేఖర్

- పొగాకు రైతులకు మద్దతు ధర రూ. 380 ఇవ్వాలని డిమాండ్

- మహాసభల గోడ పత్రికలు, బ్యానర్ల ఆవిష్కరణ

టి. నర్సాపురం, జూన్ 17:(ప్రజా వీక్షణం)

ఆంధ్రప్రదేశ్ 23వ రాష్ట్ర మహా సభలను యావన్మంది రైతులు, రైతు కూలీలు తరలివచ్చి జయప్రదం చేయాలని రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాజశేఖర్ పిలుపునిచ్చారు. ఏలూరు జిల్లా టి. నర్సాపురంలో బుధవారం మహాసభల గోడ పత్రికలు (పోస్టర్లు), బ్యానర్లను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లా డుతూ, వచ్చే జూలై 3, 4, 5 తేదీల్లో ఏలూరు నగరంలో ఈ రాష్ట్ర మహాసభలు అత్యంత ప్రతిష్టాత్మకంగా జరగనున్నట్లు పేర్కొన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగ సమస్యలను పూర్తిగా గాలికి వదిలేశాయని రాజశేఖర్ విమర్శించారు. అన్నదాతలను ఆదుకోవాల్సింది పోయి, ప్రభుత్వాలు కార్పొరేట్ కంపెనీలకు ఊడిగం చేస్తున్నాయని మండిపడ్డారు. ముఖ్యంగా ఏలూరు జిల్లాలోని టి. నర్సాపురం, జీలుగుమిల్లి, బుట్టాయిగూడెం, జంగారెడ్డిగూడెం ప్రాంతాల్లోని పొగాకు రైతులను ఐటీసీ కంపెనీ తీవ్రంగా నష్టపరుస్తోందని ఆరోపించారు. రైతుల వద్ద ఉన్న నాణ్యమైన పొగాకును కొనుగోలు చేయకుండా, తక్కువ ధరకు తరలించుకుపోయేందుకు కుట్రలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు."ప్రస్తుతం మార్కెట్‌లో పొగాకు సరాసరి ధర క్వింటాలుకు కనీసం రూ. 380 ఇవ్వాల్సి ఉండగా, కంపెనీలు కేవలం రూ. 180 నుండి రూ. 200 మాత్రమే ఇస్తూ రైతుల శ్రమను దోచుకుంటున్నాయి. దీనివల్ల రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని, రైతుల వద్ద ఉన్న నిల్వలను గిట్టుబాటు ధరకు కొనుగోలు




చేసి ఆదుకోవాలి."అని రాజశేఖర్, రాష్ట్ర అధ్యక్షుడు తెలిపారు.ఈ కార్యక్రమంలో రైతు నాయకుడు గూడెల్లి వెంకటరావు మాట్లాడుతూ.. జూలై మొదటి వారంలో జరిగే రైతాంగ మహాసభలకు ఏలూరు జిల్లా నలు మూలల నుండి వేలాదిగా రైతులు, కూలీలు తరలిరావాలని కోరారు. ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలపై ఈ మహాసభల్లో చర్చించి భవిష్యత్తు కార్యాచరణను ప్రకటిస్తామన్నారు.ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు బరగడ వీరస్వామి, వరుణ్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఏలూరులో భారీగా గంజాయి సీజ్ నలుగురు నిందితుల అరెస్ట్

- ఈగల్ టీమ్, త్రీ టౌన్ పోలీసుల - సంయుక్త తనిఖీల్లో పట్టుబడిన 32 - కిలోల గంజాయి, కారు, బైక్

ఏలూరు, జూన్ 17:(ప్రజా వీక్షణం)

ఏలూరులో భారీగా తరలిస్తున్న గంజాయిని త్రీ టౌన్ పోలీసులు, ఈగల్ బృందం సంయుక్తంగా పట్టుకున్నారు. బుధవారం ఉదయం సుమారు 9 గంటల సమయంలో ఏలూరు విజయవాడ జాతీయ రహదారిపై సీతాపురం గ్రామ సమీపంలో వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా ఈ ముఠా పట్టుబడింది. సబ్ ఇన్‌స్పెక్టర్ ఎస్.ఎన్.వి.వి. రమేష్ ఆధ్వర్యంలోని సిబ్బంది అనుమానాస్పదంగా వెళ్తున్న కారు, దానికి ఎస్కార్ట్‌గా వస్తున్న బైక్‌ను ఆపి తనిఖీ చేయడంతో ఈ ముఠా గుట్టు రట్టయింది.పోలీసుల తనిఖీల్లో మారుతి బాలెనో కారు (ఏపి 40 బి అర్ 9084) డిక్కీలో 18 ప్యాకెట్లలో ప్యాక్ చేసిన మొత్తం 32 కిలోల గంజాయి లభ్యమైంది. కారులో ఉన్న ఇద్దరితో పాటు, దానికి ఎస్కార్ట్‌గా హీరో గ్లామర్ మోటార్ సైకిల్ (ఏపి 39 డి డబ్ల్యూ 6944) పై వెళ్తున్న మరో ఇద్దరిని కలిపి మొత్తం నలుగురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.నిందితులను విచారించగా, ఈ గంజాయిని ఒడిశా రాష్ట్రంలో కొనుగోలు చేసి, చింతపల్లి రాజమహేంద్రవరం మార్గం ద్వారా శ్రీకాళహస్తికి అక్రమంగా రవాణా చేస్తున్నట్లు ఒప్పుకున్నారు. దీనిపై పోలీసులు గంజాయి అక్రమ రవాణా కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

**అరెస్ట్ అయిన నిందితుల వివరాలు:**

బోనంగి నానాజీ (30): ధోనిపోలాలు గ్రామం, చింతపల్లి మండలం, అల్లూరి సీతారామరాజు జిల్లా.మర్లపూడి దుర్గా ప్రసాద్ (28): నామవరం గ్రామం, పాయకరావుపేట మండలం, అనకాపల్లి జిల్లా.

మురుకుట్టి ఈశ్వర సాయి సతీష్ (26): భీమబోయినపాలెం గ్రామం, మాకవరిపాలెం మండలం, అనకాపల్లి జిల్లా.

బోనంగి సత్యనారాయణ (30): ధోనిపోలాలు గ్రామం, చింతపల్లి మండలం, అల్లూరి సీతారామరాజు జిల్లా.

స్వాధీనం చేసుకున్న సొత్తు:

32 కిలోల గంజాయి (18 ప్యాకెట్లు)

ఒక మారుతి బాలెనో కారు

ఒక హీరో గ్లామర్ మోటార్ సైకిల్

నిందితుల పాత నేర చరిత్ర:

నిందితుల్లో ఇద్దరికి ముందే నేర చరిత్ర



ఉన్నట్లు పోలీసులు గుర్తించారు.

ఎ-3 ఈశ్వర సాయి సతీష్‌పై గతంలో అనకాపల్లి జిల్లా మల్కాపురం, కాశింకోట పి.ఎస్ పరిధిలో, అలాగే విశాఖపట్నం జిల్లా గాజువాక పి.ఎస్ పరిధిలో మూడు భారీ ఎన్‌డిపిఎస్ గంజాయి కేసులు నమోదై ఉన్నాయి.

ఎ-4 బోనంగి సత్యనారాయణపై గతంలో అనకాపల్లి జిల్లా నర్సీపట్నం టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఒక ఐపీసీ కేసు ఉంది.

పీడీ యాక్ట్ పెడతాం - జిల్లా ఎస్పీ హెచ్చరిక

గతంలోనూ మాదకద్రవ్యాల రవాణాలో వీరికి సంబంధాలు ఉన్నట్లు ప్రాథమిక విచారణలో తేలిందని పోలీసులు తెలిపారు. ఈ గంజాయి సరఫరా నెట్‌వర్క్ వెనుక ఉన్న ఇతర సూత్రధారులు, కొనుగోలుదారుల వివరాలపై పూర్తిస్థాయి దర్యాప్తు చేస్తున్నామన్నారు. అవసరమైతే నిందితులపై పీడీ యాక్ట్ ప్రయోగిస్తామని హెచ్చరించారు.

రాష్ట్రంలో మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రభుత్వం, పోలీస్ శాఖ కట్టుబడి ఉందని, గంజాయి రవాణాపై సమాచారం ఉన్న ప్రజలు వెంటనే పోలీసులకు గానీ, ఈగల్ బృందానికి గానీ సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు అత్యంత గోప్యంగా ఉంచుతామని ఏలూరు జిల్లా పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# పారిశుద్ధ్య,అభివృద్ధి పనులను పరిశీలించిన మునిసిపల్ కమీషనర్ ఎం.హాసిని

బాపట్ల : జూన్ 17 (ప్రజా వీక్షణం)

బాపట్ల మునిసిపల్ కమీషనర్ మామిళ్లపల్లి హాసిని బుధవారం ఉదయం పట్టణంలోని పలు వార్డుల్లో విస్తృతంగా పర్యటించి పారిశుద్ధ్య మరియు అభివృద్ధి పనులను పరిశీలించారు.మొదటగా కర్లపాలెం రోడ్డు మధ్యనున్న డివైడర్లలో పెరిగిన కలుపు మొక్కల తొలగింపు పనులను పరిశీలించి,డివైడర్లను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా,అందంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు.అనంతరం జగన్నాథపురం మెయిన్ రోడ్డులోని శ్రీనివాస మహల్ సమీపంలో జరుగుతున్న గృహాల నుండి చెత్త వ్యర్థాల వేరు చేసే ప్రక్రియను,పారిశుద్ధ్య పనులను పరిశీలించారు.ప్రతి ఇంటి నుంచి తడి,పొడి వ్యర్థాలను వేర్వేరుగా సేకరించి శాస్త్రీయ విధానంలో నిర్వహించాలని, పట్టణ పరిశుభ్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని పారిశుద్ధ్య విభాగ అధికారులకు సూచించారు.తదుపరి పాత బస్టాండ్ వద్ద మునిసిపల్ పెట్రోల్ బంక్ నిర్మాణ పనులను పరిశీలించి,పనులను నాణ్యతప్రమాణాలతో వేగవంతంగా పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.




# కళాశాల తరగతుల సమయాల మార్పుపై బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల ఆందోళన

బాపట్ల : జూన్ 17 (ప్రజా వీక్షణం)

బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో తరగతుల సమయాలను మార్చడాన్ని వ్యతిరేకిస్తూ కళాశాల విద్యార్థులు బుధవారం ఆందోళన చేపట్టారు.గత 30 సంవత్సరాలుగా అమలులో ఉన్న ఉదయం 7:30 నుంచి మధ్యాహ్నం 1:30 గంటల వరకు ఉండే తరగతుల సమయాన్ని ఈ విద్యా సంవత్సరం నుంచి ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4:30 గంటల వరకు మార్చడంపై విద్యార్థులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.కొత్త సమయాల కారణంగా చదువుకు అవసరమైన అదనపు సమయం దొరకదని,పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తుతాయని వారు పేర్కొన్నారు.ఈ విషయాన్ని పలుమార్లు కళాశాల యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి పాత సమయాలనే కొనసాగించాలని విజ్ఞప్తి చేసినప్పటికీ,యాజమాన్యం తమ అభ్యర్థనను తిరస్కరించిందని విద్యార్థులు ఆరోపించారు.దీంతో విద్యార్థులంతా ఏకమై తరగతులను బహిష్కరించి కళాశాల వెలుపల నిరసన ర్యాలీ నిర్వహించారు.అనంతరం రోడ్డుపై బైఠాయించి తమ డిమాండ్లకు మద్దతుగా నిరాహార దీక్ష చేపట్టారు. " పాత టైమింగ్స్ యథావిధిగా కొనసాగించాలి ", " విద్యార్థుల అభిప్రాయాలను గౌరవించాలి " అంటూ నినాదాలు చేశారు.విద్యార్థుల ఆందోళనతో కళాశాల పరిసర ప్రాంతాల్లో కొంత ఉద్రిక్త పరిస్థితి నెలకొంది.విద్యార్థుల సమస్యలను పరిగణలోకి తీసుకుని యాజమాన్యం వెంటనే స్పందించి,తరగతుల సమయాలపై పునరాలోచన చేయాలని ఆందోళనకారులు కోరారు.




# పట్టణ టీడీపీ నూతన అధ్యక్షులు ఆంద్రేయను సన్మానించిన తిరువీధుల

బాపట్ల : జూన్ 17 (ప్రజా వీక్షణం)

తెలుగుదేశం పార్టీ బాపట్ల పట్టణ నూతన అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేసిన సీనియర్ నాయకులు,రాష్ట్ర నాటక కళ పరిషత్ డైరెక్టర్ మందపాటి ఆంద్రేయను టీడీపీ రాష్ట్ర నాయకులు,యానాది హక్కుల పోరాట సమితి అధ్యక్షులు తిరువీధుల శంకర్ ప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువా మరియు పుష్ప గుచ్ఛంతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ బాపట్ల జిల్లా ఉపాధ్యక్షులు అల్లం గోపికృష్ణ,టీడీపీ నాయకులు భీమా కోటేశ్వరరావు,కర్లపాలెం గోపి తదితరులు పాల్గొని మందపాటి ఆంద్రేయను ఘనంగా సన్మానించారు.



# మంత్రి వాసంశెట్టి సుభాష్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన వలవల మల్లిఖార్జునరావు

తాడేపల్లిగూడెం ప్రతినిది జూన్ 17 (ప్రజా వీక్షణం)

కార్మిక శాఖ మంత్రివర్యులు వాసంశెట్టి సుభాష్ పుట్టిన రోజు సందర్భంగా తెదేపా నియోజకవర్గ ఇంచార్జ్, భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డ్ చైర్మన్ వలవల మల్లిఖార్జునరావు (బాబ్జి) బుధవారం వారిని ఆయన నివాసంలో కలిసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ముందుగా బాబ్జి పుష్పగుచ్ఛం, శాలువాతో మంత్రి వాసంశెట్టి సుభాష్ ను ఘనంగా సత్కరించటంతోపాటు వెంకటేశ్వర స్వామి ప్రతిమను అందజేశారు. బాబ్జితోపాటు ముప్పిడి రమేష్ కూడా ఉన్నారు.



# విద్యతోనే ఉజ్వల భవిష్యత్

- స్కూల్ ఎస్ఎంసి చైర్మన్ అరుగుల వెంకటకృష్ణ

తాడేపల్లిగూడెం ప్రతినిది జూన్ 17 (ప్రజా వీక్షణం)

విద్యతో ఉజ్వల భవిష్యత్తును సొంతం చేసుకోవచ్చని పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ అరుగుల వెంకటకృష్ణ సూచించారు. తాడేపల్లిగూడెం మండలంలోనిజగన్నాథపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు బుధవారం పుస్తకాలు, నోటు పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి స్కూల్ ఎస్ఎంసి చైర్మన్ అరుగుల వెంకట కృష్ణ, వైస్ చైర్మన్ చిమ్మెలి వరలక్ష్మి ముఖ్య అతిధులుగా హాజరై విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల విద్యాభివృద్ధికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని, ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత స్థానాలకు ఎదగాలని సూచించారు.



ప్రజావీక్షణం
దినపత్రిక

# సంపూర్ణ ఆరోగ్యం కోసము యోగ అవసరం

దేవరకద్ర జూన్ 17 ప్రజా విక్షణం

సంపూర్ణ ఆరోగ్యం కోసము యోగ ఎంతో అవసరమని యోగ కర్త సురేష్ అన్నారు. బుధవారము దేవరకద్రమున్సిపాలిటీ కేంద్రంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో బుధవారం అధికారులకు యోగ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఒక్కరు కూడా ఖచ్చితంగా యోగ చేయాలని దాని వలన ఆరోగ్యం మంచిగా ఉంటుందని ఆయనతెలిపారు. సంపూర్ణ ఆరోగ్యం కోసం ప్రతి ఒక్కరు కూడా యోగ చేయాలని కొన్ని యోగ ఆసనాలు కూడా వేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.






# వెంకటేశ్వర స్వామి సన్నిధిలో ఎమ్మెల్యే జిఎంఆర్

దేవరకద్ర జూన్ 17 ప్రజా విక్షణం

దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జి మధు సుధన్ రెడ్డి, డాక్టర్ పి జె బాబు, బుధవారం తెల్లవారుజామున తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. స్వామివారికి కార్యక్రమంలోపాల్గొన్నారు. నియోజకవర్గ ప్రజలు అంతా క్షేమంగా ఉండాలని వారు వెంకటేశ్వర స్వామి కోరుకున్నారు.





# విద్యుత్ తీగలకు అడ్డంగా చెట్లు

## - కొమ్మలు నరుకుతుండగా షాక్‌తో కూలీ మృతి

హైదరాబాద్,జూన్17 (ప్రజా వీక్షణం)

నగరంలోని అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎంఈఎస్ కాలనీలో ఒక విషాదకర సంఘటన చోటుచేసుకుంది. ఒక అపార్ట్‌మెంట్ ముందున్న చెట్టు కొమ్మలను నరుకుతున్న సమయంలో ఒక దినసరి కూలీ ప్రమాదవశాత్తూ విద్యుత్ షాక్‌కు గురయ్యాడు. కరెంట్ సరఫరా అవుతున్న తీగలు తగలడంతో సూర్యనారాయణ (45) అనే ఆ కూలీ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. మృతుడు సూర్యనారాయణ రోజువారీ కూలీ పనులు చేస్తూ తన కుటుంబాన్ని పోషించుకునేవాడు. ఘటనపై సమాచారం అందుకున్న అల్వాల్ పోలీసులు వెంటనే అక్కడికి చేరుకున్నారు.

# రెండు నెలల విరామం తర్వాత కడలి వైపు గంగపుత్రుల ఆశల పయనం

## - బాపట్ల జిల్లా తీర ప్రాంతాల్లో మళ్ళీ సందడి చేసిన మత్స్యకారుల వేట ప్రయాణం.....





బాపట్ల : జూన్ 17 ( ప్రజా వీక్షణం )

రెండు నెలల సుదీర్ఘ విరామం అనంతరం బాపట్ల జిల్లా తీర ప్రాంతాల్లో మత్స్యకారుల జీవనాధార మైన సముద్ర వేట మళ్లీ ప్రారంభ మైంది. బాపట్ల,రేపల్లె,నిజాంపట్నం,చీం ాల తదితర తీర ప్రాంతాల్లో తెల్లవారు జామునే మత్స్యకార గ్రామాలు సందడిగా మారాయి. సముద్ర తల్లి కరుణతో ఈ ఏడాది మంచి చేపల సంపద లభించాలని కోరుకుంటూ గంగపుత్రులు తమ ఇష్టదైవాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి వేటకు బయలుదేరారు. నిజాంపట్నం హార్బర్ లో వేట సీజన్ ప్రారంభం సందర్భంగా సంప్రదాయ పద్ధతిలో బోట్లకు పూజలు నిర్వహించారు. అనంతరం టీడీపీ సీనియర్ నాయకులు అనగాని శివ ప్రసాద్ జెండా ఊపి బోట్లను సముద్రంలోకి సాగనంపారు. ఈ సందర్భంగా సుమారు 240 పెద్ద బోట్లు,600 మర బోట్లు వేట కోసం కడలి బాట పట్టాయి. రెండు నెలల పాటు వేట నిలిచిపోవడంతో ఉపాధి లేక ఇబ్బందులు ఎదుర్కోన్న మత్స్యకార కుటుంబాల్లో ఇప్పుడు కొత్త ఆశలు చిగురించాయి. బోట్ల యజమానులు, కార్మికులు,చేపల వ్యాపారులు,ఐస్ ఫ్యాక్టరీలు,రవాణా రంగం ఇలా వేలాది మంది జీవనోపాధి సముద్ర వేటపై ఆధారపడి ఉండటంతో వేట ప్రారంభం అందరిలోనూ ఉత్సాహాన్ని నింపింది. “ ఈ ఏడాది సముద్రం కరుణించి మంచి చేపల సంపద లభించాలి. అప్పుల బాధలు తొలగి కుటుంబాలు ఆర్థికంగా నిలదొక్కు కోవాలి “ అని మత్స్యకారులు ప్రార్థిం చారు. కుటుంబ సభ్యులు బోట్లకు కొబ్బరికాయలు కొట్టి,హారతులు ఇచ్చి సాగనంపిన దృశ్యాలు భావోద్వేగాన్ని కలిగించాయి. ప్రతి ఏడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా సముద్రం తమ జీవితాల్లో వెలుగులు నింపుతుందనే ఆశతో గంగపుత్రులు కడలి వైపు పయనమయ్యారు. అలలతో పోరా డుతూ జీవించే వారి జీవితాల్లో ఈ వేట సీజన్ కొత్త విజయాలు,సిరి సంపదలు తీసుకురావాలని తీరప్రాంత ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

# విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

దేవరకద్ర జూన్ 17 ప్రజా విక్షణం

దేవరకద్ర మున్సిపాలిటీ పరిధిలోని బస్సు పల్లి గ్రామంలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బుధవారం విద్యార్థులకు ఆ వార్డు కౌన్సిలర్ అరుణ చంద్రమౌళి, విద్యార్థిని విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. పంపిణీ చేసిన పుస్తకాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయ్ కుమార్, గ్రామస్తులు పాల్గొన్నారు.





# క్రీడాకారుడికి చికిత్స నిమిత్తం రూ 1,20,000 ఎల్.ఓ.సి ఇప్పించి ఆదుకున్న ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్

తాడేపల్లిగూడెం ప్రతినిది జూన్ 17 (ప్రజా వీక్షణం)

తాడేపల్లిగూడెం పట్టణంలోని 32వ వార్డు కడకట్లకు చెందిన క్రీడాకారుడు ప్రసన్నకుమార్ అత్యవసర వైద్యం నిమిత్తం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ.1,20,000 ఎల్.ఓ.సి. ఇచ్చి ఆదుకున్నారు. ఇటీవల ప్రసన్నకుమార్ క్రికెట్ టోర్నమెంట్ ఆడుతుండగా అతని కాళ్లకు ప్రమాదవశాత్తు గాయాలయ్యాయి. లిగమెంట్లు దెబ్బతినడంతో అత్యవసర వైద్యం చేయాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ విషయం తెలుసుకున్న 32వ వార్డు జనసేన నాయకుడు రామిశెట్టి సురేష్, ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన వెంటనే స్పందించి వైద్యం నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఎల్ఓసి ఇప్పించి స్థానిక కార్యాలయంలో బుధవారం బాదితునికి అందజేశారు. ఆపదలో ఉన్న తనకు తక్షణమే స్పందించి వైద్యసేవలు అందించేందుకు సహకరించిన ఎమ్మెల్యే బొలిశెట్టికి శ్రీనివాస్ కు ప్రసన్నకుమార్ కుటుంబ సభ్యులు, కడకట్ల యూత్ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



# పట్టణంలోని వల్నరబుల్ పాయింట్లను శాశ్వతంగా శుభ్రం చేస్తాం

## - ఎవరైనా నిబంధనలను ఉల్లఘించి చెత్త వేస్తే వారిపై భారీ జరిమానాలు విధిస్తాం

## పురపాలక సంఘ కమిషనర్ ఏసుబాబు

తాడేపల్లిగూడెం ప్రతినిది జూన్ 18 (ప్రజా వీక్షణం)

పట్టణంలోని వల్నరబుల్ పాయింట్లను శాశ్వతంగా శుభ్రం చేయటంతోపాటు ఎవరూ చెత్త వేయకూడదని హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేస్తామని పురపాలక సంఘ కమిషనర్ ఎం.ఏసుబాబు తెలిపారు. ఎవరైనా నిబంధనలను ఉల్లఘించి చెత్త వేస్తే వారిపై భారీ జరిమానాలు విదిస్తామని హెచ్చరించారు. తాడేపల్లిగూడెం పురపాలక సంఘ కమిషనర్ ఏసుబాబు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆపరేషన్ క్లీన్ స్వీప్ ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా బుధవారం ఏరోడ్రమ్ రోడ్డులోని గార్బేజ్ వల్నరబుల్ పాయింట్ వద్ద కమిషనర్ విస్తృత శుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. కమిషనర్ స్వయంగా చీపురు, గైతీలతో కార్మికులతో కలిసి పనిచేశారు. రోడ్డు పక్కనున్న పొదల్లో పేరుకుపోయిన ప్లాస్టిక్, నిర్మాణ వ్యర్థాలు, దుమ్ము-ధూళిని పూర్తిగా తొలగించారు. పిచ్చి మొక్కలు, ముళ్ల కంపలను తొలగించి శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా కమిషనర్ ఏసుబాబు మాట్లాడుతూ రోడ్లపై, ఖాళీ స్థలాల్లో చెత్త వేస్తే పట్టణ సౌందర్యం దెబ్బతింటుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ స్వీయ బాధ్యతతో చెత్తను తమ ఇంటి గేటు ముందుకు తెచ్చి, డోర్ టు డోర్ వాహనంలోనే వేయాలని సూచించారు. పట్టణం పరిశుభ్రంగా ఉంటే ఆరోగ్యాన్ని పెంపొందించుకోవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘం అధికారులు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, వార్డ్ పారిశుధ్య కార్మికులు, స్థానిక యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కమిషనర్ తో కలిసి శ్రమదానం చేయటం విశేషం.




# పారిశుద్ధ్య కార్మికులకు న్యాయం చేస్తా

## - ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్

తాడేపల్లిగూడెం ప్రతినిది జూన్ 17 (ప్రజా వీక్షణం)

పురపాలక సంఘానికి విలువైన సేవలు అందిస్తున్న పారిశుధ్య కార్మికులకు న్యాయం జరిగేలా కృషి చేస్తానని, పురపాలక శాఖ మంత్రి నారాయణ తో చర్చించి అవసరమైన చర్యలు చేపడతామని ప్రభుత్వ విప్, శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ హామీ ఇచ్చారు. సిఐటియు ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులు బుధవారం స్థానిక కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసి తమ సమస్యలు పరిష్కరించాలని, పారిశుధ్య కార్మికుల స్థానంలో యంత్రాలను ప్రవేశపెట్టడాన్ని వెంటనే నిలిపివేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ పారిశుధ్య పనులు చేయటానికి భవిష్యత్తులో కార్మికులు ముందుకొచ్చే అవకాశం ఉండకపోవచ్చుననే దూర దృష్టితో ప్రభుత్వం ఈ రంగంలో యాంత్రీకరణ చేయాలని ఆలోచన చేస్తుందన్నారు. ఇప్పుడు పని చేస్తున్న కార్మికులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా తాను బాధ్యత తీసుకుంటానని చెప్పారు. కార్మికుల వారసత్వంగా వారి పిల్లలు కూడా ఇదే రంగంలో పని చేయాలని ఎవరూ కోరుకోరని అన్నారు. పారిశుధ్య పనులకు మనుషుల స్థానంలో యంత్రాల వినియోగం ఆధునిక పరిపాలన విధానమని తెలిపారు. తాను మున్సిపల్ చైర్మన్ గా ఉన్న కాలంలోనూ, ఎమ్మెల్యేగా రెండేళ్లలోనూ కార్మికుల శ్రేయస్సు కోసమే కృషి చేశానని వివరించారు.



# అభాండాలు ఆపండి .. 'అంబేద్కర్ సెంటర్'లో చర్చకు మేము సిద్ధం! మీరు సిద్ధమా?

- జనసేన మండల అధ్యక్షుడు అడపా నాగరాజు వ్యాఖ్యలపై టీడీపీ నేతల ఘాటు కౌంటర్!
- కూటమిలో చిచ్చు పెట్టే ప్రయత్నాలను తిప్పికొడతాం!

**టీ. నరసాపురం, జూన్ 17:(ప్రజా వీక్షణం)**

రాజకీయాల్లో సుదీర్ఘ అనుభవం, నైతిక విలువలతో పనిచేస్తున్న తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులపై ఆధారాలు లేని ఆరోపణలు చేయడం సరికాదని టీడీపీ నాయకులు హితవు పలికారు. ఇటీవల ఏలూరు జిల్లా టీ. నరసాపురం జనసేన మండల అధ్యక్షులు అడపా నాగరాజు విలేకరుల సమావేశంలో చేసిన వ్యాఖ్యలను వారు తీవ్రంగా ఖండించారు. కూటమిని దెబ్బతీసే కుట్ర జరుగుతోందనే నెపంతో, సొంత కూటమిలోని సీనియర్లపైనే బురదజల్లడం రాజకీయ దురుద్దేశమేనని స్పష్టం చేశారు.

**పేరు చెప్పే ధైర్యం లేదా..?**

పత్రికా ప్రకటనలో టిడిపి నాయకులు మాట్లాడుతూ, "కూటమిలోని ఒక టీడీపీ సీనియర్ నాయకుడు వైసీపీకి అమ్ముడుపోయారని అడపా నాగరాజు మంగళవారం ప్రెస్ మీటింగ్ లో అనడం హాస్యాస్పదం. నిజంగా ఎవరైనా తప్పు చేసి ఉంటే, ధైర్యంగా వారి పేరు బయటపెట్టాలి. పేరు చెప్పకుండా 'ఒక సీనియర్ నాయకుడు' అంటూ పొగడ్తలు, శాపనార్థాలు పెట్టడం వెనుక ఉన్న మతలబు ఏంటి?" అని ప్రశ్నించారు. ఇలాంటి అస్పష్టమైన వ్యాఖ్యల వల్ల నియోజకవర్గంలో రాత్రింబవళ్లు కూటమి విజయం కోసం శ్రమించిన సీనియర్ నాయకుల ఆత్మగౌరవం దెబ్బతింటుందని ఆవేదన వ్యక్తం చేశారు. "సొంత ఎమ్మెల్యేపై ఆరోపణలు వస్తే ఖండించకుండా.. మాపై విమర్శలా?" పోలవరం నియోజకవర్గ జనసేన ఎమ్మెల్యేపై ఆ పార్టీ నాయకులే అధిష్టానానికి ఫిర్యాదులు చేశారని నాగరాజు ప్రస్తావించడాన్ని టీడీపీ నాయకులు తప్పుపట్టారు. "మీ పార్టీలోని అంతర్గత విభేదాలు, ఎమ్మెల్యేపై మీ నాయకులకు ఉన్న అసంతృప్తిని అధిష్టానం వద్ద తేల్చుకోవాలి. అంతే తప్ప, మీ అంతర్గత వ్యవహారాలను దాచుకోవడానికి, కూటమిని దెబ్బతీస్తున్నారంటూ టీడీపీ సీనియర్లపై అభాండాలు వేయడం ఏ రకమైన రాజకీయం?" అని నిలదీశారు. ఒక ఎమ్మెల్యే పై ఆరోపణలు వస్తుంటే వాటిని ఖండించకుండా, తిరిగి తెలుగుదేశం నాయకులపై ఇంత విమర్శలు చేయడం ఏంటని మండిపడ్డారు. టీ.నరసాపురం 'అంబేద్కర్ సెంటర్' లో చర్చకు సవాల్! జనసేన నాయకుడు ఆరోపణలను తిప్పి కొడుతూ టీడీపీ నేతలు బహిరంగ సవాల్ విసిరారు. "మీరు దీని మీద డిబేట్ (చర్చ)కు కూర్చుంటామంటే..



టీ.నరసాపురం మండలంలోని 'అంబేద్కర్ సెంటర్'లో మీరు చెప్పిన టైంకి మేము సిద్ధంగా ఉంటాము. మరి మీరు సిద్ధమా?" అని మీడియా సాక్షిగా సవాల్ విసిరారు.

**పొత్తు ధర్మాన్ని గౌరవించండి**

ఎన్నికల సమయంలో తెలుగుదేశం, జనసేన, బీజేపీ శ్రేణులు ఒకతాటిపై నిలిచి కూటమి అఖండ విజయానికి కారకులయ్యారని టీడీపీ నాయకులు గుర్తుచేశారు. ఈ విజయ ఉత్సాహాన్ని పక్కనబెట్టి, ఇలాంటి నిరాధార ఆరోపణలతో క్షేత్రస్థాయి కార్యకర్తల్లో గందరగోళం సృష్టించవద్దని కోరారు. ఇప్పటికైనా సీనియర్లపై బురదజల్లడం ఆపి, పొత్తు ధర్మాన్ని గౌరవిస్తూ నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని, లేనిపక్షంలో కూటమి శ్రేణులే ఇలాంటి వ్యాఖ్యలను తిప్పికొడతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో చిలక ఏసుబాబు (సుబ్బు తారక్) - టీఎన్ఎస్ఎఫ్ పోలవరం నియోజకవర్గ అధ్యక్షులు, గూట్ల రామారావు - టీ నర్సాపురం టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు, సాధనాల బూసి బాబు - ఏపిగుంట గ్రామపంచాయతీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, కాల్నీడి వాసు (శ్రీనివాస్) - టీ నర్సాపురం మండలం తెలుగు యువత అధ్యక్షులు, బచ్చుల వెంకటేశ్వర రావు - టీ నరసాపురం మండల క్లస్టర్ ఇంచార్జ్, వంకాయల త్రిమూర్తులు - వార్డ్ మెంబర్, సంక్రాంతి సతీష్ - టిడిపి నాయకులు, కాల్నీడి కుమార్ రాజా - బూత్ ఇంచార్జ్ ఏపిగుంట తదితరులు పాల్గొన్నారు.

# దేవరకద్రలో వడగళ్ల వాన.. నేలకు పడిన కొన్ని చెట్లు..

**దేవరకద్ర జూన్ 17 ప్రజా విక్షణం**

గత రెండు మూడు రోజుల నుంచి ఎండలు విపరీతంగా ఉండటం వల్ల ఒకసారి గా బుధవారం సాయంత్రం ఆకస్మాత్తుగా ఈదురు గాలులు వడగండ్ల వర్షం కురిసింది. దీనితో కొన్ని చెట్లు కూడా నే లకు ఒరిగిపడ్డాయి. వాతావరణం కూడా చల్లబడింది. వర్షానికి వడగండ్లు ఇళ్లలోకి వచ్చాయి. కొన్ని వీధులుకూడా వర్షం నీళ్ల దాటికి మూసినదిగా మారిపోయాయి. వర్షం కారణంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. వర్షం బందు అయినా కూడా విద్యుత్ అధికారులు కరెంటు సర్వర్ చేయడంలో విఫలమవుతున్నారు. అకాల వర్షానికి దేవరకద్ర కూరగాయల సంత అతలాకుతలం అయినది. దీంతో వ్యాపారులు దిక్కు తోచని పరిస్థితిలో పడ్డారు.







# గాలి వానకు వేపచెట్టు విరిగిపడి ఇల్లుధ్వంసం

**దేవరకద్ర జూన్ 17 ప్రజావి క్షణం**

దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో బుధవారం ఆకస్మాత్తుగా అకాల వర్షానికి కురిసిన గాలి వానకు ఆరో వార్డులో ఒక ఇల్లు వేప చెట్టు విరిగిపడి ఇల్లు ధ్వంసం అయినది. ఇంటిని ఆరో వార్డు కౌన్సిలర్ సందర్శించారు. వారికి అన్ని విధాల సహకరిస్తామని వారు తెలిపారు.






# హోంమంత్రి అనితపై అనుచిత వ్యాఖ్యలు చేసిన అమర్నాథ్ తక్షణమే క్షమాపణలు చెప్పాలి

- టీడీపీ బాపట్ల పార్లమెంట్ మహిళా ప్రధాన కార్యదర్శి పల్లం సరోజినీ

**బాపట్ల : జూన్ 17 (ప్రజా వీక్షణం)**

హోంమంత్రి వంగలపూడి అనితపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వైసీపీ మాజీ ఎమ్మెల్యే గుడివాడ అమర్నాథ్ తక్షణమే క్షమాపణలు చెప్పాలని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ మహిళా ప్రధాన కార్యదర్శి పల్లం సరోజినీ డిమాండ్ చేశారు.ప్రజలు ఇచ్చిన తీర్పుతో వైసీపీ మాజీ ఎమ్మెల్యే గుడివాడ అమర్నాథ్ లో మార్పు రాకపోగా,తమ రాజకీయ మనుగడ ప్రశ్నర్థకంగా మారుతుందని ఏదో ఒక నింద వెయ్యాలని,రాష్ట్రంలో అలజడిలు సృష్టించడానికి వైసీపీ నాయకులు పూనుకున్నారని,ఒక మహిళ పట్ల అసభ్యకరంగా మాట్లాడిన గుడివాడ అమర్నాథ్ పై తగిన చర్యలు తీసుకోవాలన్నారు.బేషరతుగా క్షమాపణ చెప్పాలని,లేకపోతే తగిన గుణపాఠం చెప్పవలసి ఉంటుందని హెచ్చరించారు.అంతేకానీ చేసే అభివృద్ధిని అడ్డుకుంటూ కష్టపడే మనుషులను కించపరిచే విధంగా మాట్లాడడం సరైన పద్ధతి కాదని అన్నారు.ఒక సామాన్య మహిళా స్థానం నుండి రాష్ట్ర హోంమంత్రిగా రాష్ట్రంలో సమర్ధవంతంగా పనిచేస్తున్న మహిళపై గుడివాడ అమర్నాథ్ వ్యాఖ్యలు అతని క్యారెక్టర్ కీ నిదర్శనమని,ఇలాంటి వాళ్ల పట్ల మహిళలందరూ ఒక్కసారి అలోచించి తగిన గుణపాఠం చెప్పవలసిన ఆవశ్యకత ఉందని పల్లం సరోజినీ పేర్కొన్నారు.



# వడగండ్ల తో కూడిన గాలి వాన

**దేవరకద్ర జూన్ 17 ప్రజా విక్షణం**

దేవరకద్రలో బుధవారం సాయంత్రం అకస్మాత్తుగా వడగండ్లతో కూడిన గాలివాన ప్రజలను భయాందోళనలకు గురి చేసింది. ఒక్కసారిగా వాతావరణం మారిపోవడంతో బలమైన ఈదురుగాలులు వీచాయి. దీంతో వారాంతపు సంతలో ఏర్పాటు చేసిన దుకాణాలు, షెడ్లు ధ్వంసమయ్యాయి. వ్యాపారులు, కొనుగోలుదారులు ప్రాణభయంతో పరుగులు తీశారు.పోచమ్మ ఆలయం ముందు ఉన్న భారీ చెట్టు గాలివాన ధాటికి సగం నేలకొరిగి రోడ్డుపై పడింది. దీంతో కొంతసేపు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. స్థానికులు, అధికారులు చెట్టును తొలగించే పనులు చేపట్టారు.ఇక దేవరకద్ర ఎస్బీఐ బ్యాంక్ ముందు విషాద ఘటన చోటుచేసుకుంది. గాలివానకు బ్యాంకు సమీపంలోని ప్రహరీ గోడ కూలి పక్కనే ఉన్న కారుపై పడింది. ఈ ప్రమాదంలో కారులో ఉన్న ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. వారిని వెంటనే స్థానిక ఆసుపత్రికి తరలించగా, ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.గాలివాన బీభత్సంతో పలుచోట్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడగా, చెట్లు విరిగి పడటం వల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అధికారులు అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచిస్తున్నారు.





# గూటాలలో 'కూటమి' సార్ మీటింగ్: బూత్ లెవెల్ ఏజెంట్లకు అవగాహన సదస్సు

- ఓటు వెరిఫికేషన్, డోర్ టు డోర్ మ్యాపింగ్‌పై దిశానిర్దేశం చేసిన ఏపీ ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు

**పోలవరం, జూన్ 17 (ప్రజా వీక్షణం):**

పోలవరం మండలం గూటాల గ్రామంలో నియోజకవర్గ స్థాయి 'సార్' సమావేశం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రైకార్ చైర్మన్, నియోజకవర్గ ఇంచార్జ్ బొరగం శ్రీనివాసులు పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, బూత్ లెవెల్ ఏజెంట్లకు కీలక ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి బూత్ లెవెల్ ఏజెంట్ స్థానిక బి.ఎల్.ఓ లతో సమన్వయం చేసుకొని, ఓటు వెరిఫికేషన్ మరియు కొత్త ఓట్ల నమోదు కార్యక్రమాన్ని పక్కాగా పూర్తి చేయాలని సూచించారు."కార్యకర్తలు గ్రామాల్లో డోర్ టు డోర్ మ్యాపింగ్ చేపట్టేటప్పుడు క్షేత్రస్థాయిలో ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే నా దృష్టికి తీసుకురావాలి. ఆయా సమస్యలను తక్షణమే పరిష్కరించేలా పార్టీ అధిష్టానానికి చేరవేసి తగిన చర్యలు తీసుకుంటాం." బొరగం శ్రీనివాసులు, ఏపీ ట్రైకార్ చైర్మన్ రాబోయే రోజుల్లో ప్రతి ఓటరును పలకరిస్తూ, బూత్ స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమికి చెందిన ముఖ్య నాయకులు, జనసేన, టిడిపి, బిజెపి కార్యకర్తలు మరియు స్థానిక ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# గూటాలలో సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

- లబ్ధిదారునికి ఎల్ఓసి చెక్కు అందజేసిన ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు - పాల్గొన్న టీడీపీ ముఖ్య నేతలు

**పోలవరం, జూన్ 17 (ప్రజా వీక్షణం):**

పోలవరం మండలం గూటల గ్రామంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం బుధవారం వైభవంగా జరిగింది. గూటల మాజీ మండల పార్టీ అధ్యక్షులు పాపోలు రత్తయ్య నివాసం వద్ద ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో పోలవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారుడు కారుమూజ్జి సత్తిబాబుకు ఎల్ఓసి ద్వారా మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కును ఆయన చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా బొరగం శ్రీనివాసులు మాట్లాడుతూ... నిరుపేదలకు, అర్హులైన బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక సంజీవనిలా పనిచేస్తుందని, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమికి చెందిన పలువురు ముఖ్య నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పాల్గొన్న వారిలో ముఖ్యులు:మంగిన వెంకటరమణ (మండల పార్టీ అధ్యక్షులు),ఆకుల రాజా (క్లస్టర్ ఇంచార్జ్),పాపోలు రత్తయ్య (మాజీ మండల పార్టీ అధ్యక్షులు),పెద్దేపు వీర వెంకట సత్యనారాయణ (మండల తెలుగు యువత అధ్యక్షులు),రంభ నరసింహారావు (మండల ప్రధాన కార్యదర్శి)పాదం ప్రసాద్ (నీటి సంఘం అధ్యక్షులు,నునకాని రాంబాబు (సొసైటీ అధ్యక్షులు),ఏనుగుల శ్రీనివాస్ (గ్రామ కమిటీ అధ్యక్షులు),ప్రతివడ శ్రీనివాస్ (కొత్త పట్టిసీమ గ్రామ కమిటీ అధ్యక్షులు)పూడి వెంకటరావు (సొసైటీ అధ్యక్షులు),డోకుల నాగేశ్వరరావు (మండల వైస్ ప్రెసిడెంట్),వీరితో పాటు జల్లేపల్లి పెద్దబ్బులు, తాళ్లపూడి వెంకటేశ్వరరావు మరియు స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, గ్రామ పెద్దలు ఈ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# అనాథలైన చిన్నారులకు 'కేఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్' ఆర్థిక సాయం

**చింతలపూడి, జూన్ 17:(ప్రజా వీక్షణం)**


ఇటీవల కాలంలో తల్లిదండ్రులను కోల్పోయి అనాథలుగా మారిన చిన్నారుల కుటుంబానికి కేఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అండగా నిలిచింది. చింతలపూడి మండలం, డీఎన్ రావు పేట గ్రామానికి చెందిన దంపతులు ఇటీవల అనారోగ్యంతో కన్నుమూశారు. దీంతో వారి పిల్లలు దిక్కుతోచని స్థితిలోకి వెళ్ళిపోయారు. ఈ విషయం తెలుసుకున్న దళిత ఉద్యమ నేత డాక్టర్ కొండపల్లి శ్రీనివాస్ ఆ చిన్నారుల కుటుంబాన్ని పరామర్శించారు. వారి పరిస్థితిని చూసి చలించిన ఆయన, తన జన్మదినాన్ని పురస్కరించుకుని కె ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా చిన్నారుల చదువుల కోసం రూ. 5,000/- (ఐదు వేల రూపాయలు) ఆర్థిక సహాయాన్ని అందజేశారు. పిల్లల భవిష్యత్తుకు తమ వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని ఈ సందర్భంగా ఆయన భరోసా ఇచ్చారు."తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలను ఆదుకోవడం మనందరి బాధ్యత. వారి విద్యాభ్యాసానికి ఎటువంటి ఆటంకం కలగకుండా చూసేందుకే ఈ చిన్న సహాయం."అని డాక్టర్ కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలవరం నియోజకవర్గ టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు చిలక ఏసుబాబు తో పాటు పలువురు స్థానిక నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు. ట్రస్ట్ నిర్వాహకుల మానవత్వాన్ని స్థానికులు అభినందించారు.



# నేడే ఎస్ఐఆర్-2026పై అవగాహనకు 2కె రన్

- హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జూన్ 17 (ప్రజా వీక్షణం న్యూస్)**



ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలో భాగంగా ఓటర్లలో అవగాహ న పెంచేందుకు నేడు ఉదయం 7:00 గంటలకు 2కె రన్ నిర్వహిస్తున్నట్లు హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఓటర్లలో అవగాహన కోసం చేపట్టే ఈ కార్యక్రమాన్ని హనుమకొండ అదాలత్ సర్కిల్ లోని జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాల యం వద్ద నుండి జిల్లా కలెక్టరేట్ వరకు 2కె రన్ సాగుతుందని పేర్కొన్నారు. వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో నిర్వహించే ఈ కార్యక్రమం లో అధికారులు, విద్యార్థులు యువత అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు.

# కీసరలో సిఐటియు ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతం

- నందిగామ ఎన్ ఆర్ ఎమ్ హాస్పిటల్ సహకారంతో

100 మందికి వైద్య పరీక్షలు

**కేసర జూన్ 17 (ప్రజా వీక్షణం )**



కంచికచర్ల సిఐటియు కంచికచర్ల మండల కమిటీ ఆధ్వర్యంలో, నందిగామ హాస్పిటల్ సహకారంతో కీసర గ్రామంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతంగా ముగిసింది. ఈ శిబిరానికి కంచికచర్ల మండలంలోని కీసర, గండేపల్లి,పెండ్యాల, వేములపల్లి గ్రామాల నుంచి 100కు పైగా కార్మికులు,రైతులు,మహిళలు,వృద్ధులు హాజరై ఉచిత వైద్య సేవలు పొందారు. బీపీ, షుగర్ పరీక్షలు,సాధారణ వైద్య పరీక్షలు చేసి అవసరమైన మందులు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిఐటియు ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.సి.హెచ్. శ్రీనివాస్,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కె. కళ్యాణ్ మాట్లాడుతూఈరోజు కీసరలో జరిగిన మెడికల్ క్యాంప్ ఒక రోజు సేవా కార్యక్రమం మాత్రమే కాదు. కార్మికుల బతుకుల మీద మాకున్న బాధ్యతకు గుర్తు.సిఐటియు సమస్యలపై పోరాటాలతో పాటు సేవా సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తుందని అన్నారు దాంట్లో బాగానే ఈరోజు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారుకార్మికులు రైతులు వ్యవసాయ కార్మికులు ప్రజల శ్రమ ఫలితంగానే సమాజ అభివృద్ధి చెందుతుందని అన్నారు ఆరోగ్యవంతమైన సమాజం కావాలని పేర్కొన్నారు. విద్య వైద్యం కాస్ట్లీ అవ్వడంతో ప్రజలు ఆర్థిక ఇబ్బందులతో సరైన వైద్యం చేయించుకోలేకపోతున్నారని తెలిపారు. బీపీ, షుగర్ టెస్ట్ చేయించుకోవాలన్నా డబ్బు ఖర్చు. జబ్బు తీవ్రమైనప్పుడు తప్ప కార్మికుడు ఆస్పత్రి మొఖం చూడడం లేదు.ప్రజలు ఎంత ఆరోగ్యంగా ఉంటే దేశం ఆరోగ్యం గా ఉంటుందన్నారు.కట్టే ప్రతి భవనానికి, దున్నే ప్రతి పొలానికి కార్మికుడి చెమట చుక్క ఉంది. ఆ చెమట చుక్కను గౌరవించడం అంటే అతని ఆరోగ్యాన్ని కాపాడటమే.ఈరోజు శిబిరాన్ని విజయవంతం చేసిన కీసర గండేపల్లి పెండ్యాల వెములుపెల్లి గ్రామ ప్రజలకు కార్యికులకు సహకరించినచీ=వీ హాస్పటల్ డాక్టర్లు సిబ్బందికి సిఐటియు కంచికచర్ల మండల నాయకులకు జి గోపి నాయక్ రాజ్ మేరీ అనురాధ కళ్యాణ్ లాల్ సలాం అనీఫ్ నాగులు షేక్ హసన్ ప్రజానాట్య మండలి నాయకులు జంగా దామోదర్ ఎస్ ఏఫ్ఐ నందిగామ మండలాల కార్యదర్శి ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మా పాఠశాలలు కొనసాగించండి మహాప్రభో

- నిరుద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కోటం లక్ష్మణరావు.

**పోలవరం జూన్ 17 (ప్రజా వీక్షణం )**

పోలవరం నియోజకవర్గం లో ఏజెన్సీ లో ఉన్న అన్ని మండలాల్లో గిరిజన పాఠశాలలో ఉన్నత అధికారులు తీసుకున్న నూతన విద్యా విధానాన్ని వ్యతిరేకిస్తూ బుధవారం పోలవరం మండలం కుంకాల గిరిజన పాఠశాల ప్రధాన ముఖద్వారం వద్ద పాఠశాలకు తాళం వేసి విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్థులు, ఆదివాసీ నాయకులు ఆందోళన చేపట్టారు . ఈ కార్యక్రమంలో ఆదివాసీ నిరుద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కోటం లక్ష్మణరావు మాట్లాడుతూ ఏజెన్సీలో ఉన్న అన్ని మండలాలలో గిరిజన పాఠశాలలో ఉన్నత అధికారులు నూతన విద్యా విధానాన్ని తీసుకురావడం పాఠశాల యాజమాన్యానికి కొంత తలనొప్పిగా మారడంతో పాటు విద్యార్థులకు, తల్లిదండ్రులకు భయాందోళనకు గురి చేసే విధంగా ఉందని ప్రస్తుతం పోలవరం మండలంలో (1). కుంకాల, (2). చేగొండపల్లి, (3). బోడిగూడెం, (4). ఇటికలకోట లో గిరిజన పాఠశాలలు ఉండగా వీటిలో ప్రైమరీ పాఠశాలతో కలిపి 1 తరగతి నుండి పదవ తరగతి వరకు పాఠశాలలు నిర్వహిస్తున్నారు కానీ ప్రస్తుతం ఉన్నత అధికారులు గిరిజన పాఠశాలలో కుంకాల, చేగొండపల్లి , బోడిగూడెం, పాఠశాల నందు ప్రైమరీ పాఠశాల మినహా 5వ తరగతి నుండి 10వ తరగతి వరకు కొనసాగే విధంగా మరియు ఇటుకల కోట గిరిజన పాఠశాలలో 3వ తరగతి నుండి 7వ తరగతి వరకు మాత్రమే కొనసాగే విధంగా ఉన్నతాధికారులు నిర్ణయం తీసుకోవడంతో విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు భయాందోళనకు గురయ్యే పరిస్థితి ఏర్పడిందని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసుల జీవన విధానాన్ని దృష్టిలో పెట్టుకొని ఆదివాసులను అభివృద్ధి చేయడానికి వారికి మౌలిక సదుపాయాలు కల్పిస్తూ వారిలో అక్షరాస్యతను పెంచడానికి గతంలో వారికి వేసవికాలంలో పాఠశాలలకు సెలవులు ఇచ్చినప్పటికీ అక్కడ ఉన్న (పి .వి .టీ .జి) ఆదివాసుల పిల్లలకు మధ్యాహ్న భోజనం పెట్టేవారని వారు విద్యపై ఆకర్షితులయ్యే విధంగా ప్రోత్సహించే వారిని గుర్తు చేశారు. కానీ ప్రస్తుతం ఉన్నత అధికారులు తీసుకున్న ఈ తప్పుడు నిర్ణయాల వల్ల గిరిజన ప్రాంతాల్లో అక్షరాస్యత తగ్గి గిరిజన ప్రాంతాల్లో ఉన్న ఆదివాసుల బిడ్డల భవిష్యత్తు పెనుప్రమాదంగా మారే అవకాశం ఉందని అన్నారు 1వ , 2వ తరగతులు పూర్తి అయిన విద్యార్థులు 3వ , 4వ తరగతులకు ఇతర పాఠశాలలో చేరిన తర్వాత 5వ



తరగతి నుండి 10వ తరగతి వరకు ఉన్న పాఠశాలలలో 5వ తరగతిలో చేరడానికి అడ్మిషన్లు ఎక్కడ నుండి వస్తాయి? ఒకసారి 1వ ,2వ తరగతులు పూర్తిచేసుకుని 3వ, 4వ తరగతులు వేరే పాఠశాలలో జాయిన్ అయిన తర్వాత 5వ తరగతిలో జాయిన్ అవ్వడానికి మరల అదే పాఠశాలకు ఎలా వస్తారు. అదే పాఠశాలలో జాయిన్ అవ్వడానికి తల్లిదండ్రులు గాని, విద్యార్థులు గాని ఎలా సహకరిస్తారని అధికారులను ప్రశ్నించారు. ఈ విద్యా విధానం వల్ల విద్యార్థులు వేరే ప్రాంతానికి వెళ్లి చదువుకోలేక చదువు మానివేసే అవకాశాలు ఎక్కువగా ఉందని దీనివల్ల ఏజెన్సీ ప్రాంతాల్లో ఎక్కువగా డ్రాప్ఔట్స్ ఉంటాయని (పి .వి .టీ .జి )గ్రామాల్లో ఉన్న విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టి వేయొద్దని వీలైతే ఉపాధ్యాయుల కొరత లేకుండా చూడాలని ఇప్పటివరకు ఏ విధంగా అయితే ప్రైమరీ పాఠశాలలతో కలిపి 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు నిర్వహించారో అదేవిధంగా 3వ , 4వ తరగతులు కూడా నిర్వహించి హాస్టల్ సదుపాయం కల్పించాలని కోరారు. గతంలో కూడా ఇదే మాదిరిగా పాఠశాలలు కుదించే ప్రయత్నం చేశారని ఇది మంచి పద్ధతి కాదని అధికారులు తీసుకున్న నిర్ణయాలను ఉపసంహరించుకోవాలని లేదంటే ఆదివాసుల తమ బిడ్డల భవిష్యత్తు కోసం ఉద్యమం చేయక తప్పదని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఆదివాసీ నిరుద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కోటం లక్ష్మణరావు స్కూల్ ఎస్ఎంసి కమిటీ సభ్యులు జీ.గంగాభవాని ,గ్రామ పెద్దలు కలుం బుల్లబ్బాయి విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు

# సీనియర్ న్యాయవాది వేమూరి సత్యనారాయణ మూర్తికి ఘన నివాళి

- నందిగామ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

సంతాప సంస్మరణ సభ

**నందిగామ, జూన్ 17 (ప్రజావీక్షణం ):**

నందిగామ బార్ అసోసియేషన్ సీనియర్ కౌన్సిల్ మెంబర్, ప్రముఖ సీనియర్ న్యాయవాది వేమూరి సత్యనారాయణ మూర్తి సంతాప సంస్కరణ దినం సందర్భంగా బుధవారం నాడు ఆయనకు న్యాయవాదులు ఘనంగా నివాళులు అర్పించారు. బార్ అసోసియేషన్ మాజీ ప్రధాన కార్యదర్శి అద్దంకి మణిబాబు, సీనియర్ న్యాయవాదులు షేక్ సైదా, నెలకుదిటి లక్ష్మీనారాయణ, మహిళా న్యాయవాదులు మద్దుకూరి శిరీష, అనురాధ, టి. దుర్గా, కె. రోజా తదితరులు సత్యనారాయణ మూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో ఆయన కుమారుడు, యువ న్యాయవాది వి. వెంకట పూర్ణేష్ కూడా పాల్గొన్నారు. వృత్తిలో ఆదర్శ ప్రాయుడు.. అందరితో మమేకమయ్యే వ్యక్తిత్వం ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ, సత్యనారాయణ మూర్తి గారి మృతి నందిగామ బార్ అసోసియేషన్‌కు తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన వ్యక్తిత్వాన్ని మరియు సమాజానికి చేసిన సేవలను ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు: సత్యనారాయణ మూర్తి ఎల్లప్పుడూ అందరితో ఎంతో స్నేహపూర్వకంగా, చిరునవ్వుతో మమేకమై ఉండేవారని కొనియాడారు.

జూనియర్లకు మార్గదర్శి: వృత్తిలోకి వచ్చే జూనియర్ న్యాయవాదులను ఎంతో ఆదరిస్తూ, వారికి వృత్తిపరమైన సలహాలు, సూచనలు ఇస్తూ మార్గదర్శిగా నిలిచేవారన్నారు. అపార అనుభవం: ఆయన మామగారైన, అపార అనుభవజ్ఞుడైన అంబడిపూడి రాధాకృష్ణమూర్తి గారిని ఆదర్శంగా తీసుకుని, సత్యనారాయణ మూర్తి కోర్టులో ఎన్నో క్లిష్టమైన దావా కేసులను సమర్థవంతంగా వాదించి గెలిపించారని గుర్తుచేశారు.

**విద్యా రంగానికి విశేష సేవలు**



న్యాయవాద వృత్తితో పాటు ఆయన విద్యా రంగంలోనూ తన ముద్ర వేశారని సహచరులు తెలిపారు. 1976వ సంవత్సరంలో నందిగామ పట్టణంలో స్థాపించిన 'అంబడిపూడి వెంకట రవి ప్రకాష్ మెమోరియల్ స్కూల్'కు డైరెక్టర్‌గా వ్యవహరిస్తూ, నాణ్యమైన విద్యను అందిస్తూ ఎంతోమంది విద్యార్థుల భవిష్యత్తుకు ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. "ఆయన వారసత్వాన్ని పుచ్చుకుని, వారి కుమారుడు వేమూరి వెంకట పూర్ణేష్ కూడా యువ న్యాయవాదిగా వృత్తిపరంగా మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకోవడం అభినందనీయం."

**నందిగామ న్యాయవాదులు**

సత్యనారాయణ మూర్తి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు న్యాయవాద లోకం తమ ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని తెలియజేసింది.

ప్రజావీక్షణం దినపత్రిక
GENERAL NEWS
18 గురువారం, జూన్ 2026
7
www.prajaveekshanam.in

# కొమ్మగూడెంలో నాటుసారాపై ఉక్కుపాదం

## అవగాహన సదస్సులో ఎస్సై అప్పారావు హెచ్చరిక

### - నాటుసారా విక్రయిస్తే పీడీ యాక్ట్ తప్పదు

### - పోలీసులకు సహకరించిన మహిళా లోకం

**పోలవరం, జూన్ 17 (ప్రజా వీక్షణం):**

ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాల మేరకు, జంగారెడ్డి గూడెం సబ్ డివిజన్ పోలీసు అధికారి సుస్మిత రామనాథన్ సూచనలతో, పోలవరం సర్కిల్ ఇన్స్పెక్టర్ బి. కృష్ణకుమార్ ఆధ్వర్యంలో బుధవారం పోలవరం మండలంలోని కొమ్మ గూడెం గ్రామంలో గ్రామ ప్రజలకు విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా పోలవరం ఎస్సై పులపా అప్పారావు గ్రామ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. నాటుసారా తయారీ, నిల్వ, రవాణా, విక్రయం మరియు సేవించడం చట్టరీత్యా నేరమని ఆయన స్పష్టం చేశారు. "నాటుసారా సేవించడం వల్ల ప్రజల ఆరోగ్యం తీవ్రంగా దెబ్బ తినడంతో పాటు కుటుంబాల ఆర్థిక, సామాజిక పరిస్థితులపై కూడా తీవ్ర ప్రతికూల ప్రభావం పడుతుంది. ఎవరైనా నాటుసారా తయారీ, రవాణా, విక్రయం లేదా కొనుగోలులో పాల్గొన్నట్లయితే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. అలవాటుగా నాటుసారా తయారీ, విక్రయాలకు పాల్పడే వ్యక్తులపై పీడీ యాక్ట్ కింద కఠిన చర్యలు తీసుకోవడానికి వెన కాడబోం." అంటూ పి. అప్పారావు, ఎస్సై, అన్నారు. ఇదే వేదికపై ఎస్సై అప్పారావు ప్రజలకు పలు రకాల భద్రతా ప్రమాణాలు, ప్రభుత్వ సేవలపై అవగాహన కల్పించారు: అత్యవసర సేవలు: ఏదైనా ఆపద వస్తే వెంటనే 112 అత్యవసర సేవల నంబర్‌ను సంప్రదించాలి. సైబర్ భద్రత: సైబర్ మోసాలకు గురైతే తక్షణమే 1930 హెల్ప్‌లైన్ నంబర్‌కు ఫిర్యాదు చేయాలి. మొబైల్ రికవరీ: పోయిన మొబైల్ ఫోన్లను గుర్తించడం, బ్లాక్ చేయడం కోసం పోర్టల్ వినియోగించుకోవాలి. ట్రాఫిక్ నియమాలు: ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు మరియు ట్రాఫిక్ నిబంధనలను



తప్పనిసరిగా పాటించాలి.

**కదంతొక్కిన మహిళా లోకం**

ఈ అవగాహన కార్యక్రమంలో గ్రామానికి చెందిన మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. గ్రామంలో నాటుసారా నిర్మూలనకు పోలీసులతో కలిసి నడుస్తామని, తమ వంతు పూర్తి సహకారం అందిస్తామని మహిళలు ఏకగ్రీవంగా హామీ ఇచ్చారు. గ్రామంలో ఎక్కడైనా నాటుసారా తయారీ, విక్రయాలు జరుగుతున్నట్లు సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు లేదా 112 నంబర్‌కు సమాచారం అందించి గ్రామాన్ని సారా రహిత గ్రామంగా మార్చాలని ఎస్సై పిలుపునిచ్చారు.

# తల్లికి వందనం పథకం కింద వెంటనే విద్యార్థులకి 15 వేల రూపాయలు విడుదల చేయాలి

### - పి డి ఎస్ యూ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం

### - ఏలూరు జిల్లా అధ్యక్షులు కాకి నాని

**ఏలూరు జూన్ 17 (ప్రజా వీక్షణం )**

ఏలూరు నగర కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ముద్రించి నటువంటి ఐదు డిమాండ్లతో కూడిన డోర్ స్టిక్కర్ ని స్థానిక ప్రభుత్వ (డి ఎల్ డి సి ) ఐటిఐ కళాశాలలో విడుదల చేసి డోర్లకు అందించే కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అధ్యక్షుడు కాకి నాని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలు ప్రారంభించిన మొదటి రోజునే తల్లికి వందనం పథకం కింద ప్రతి విద్యార్థి యొక్క తల్లి అకౌంట్లో 15 వేల రూపాయలు వేస్తామని చెప్పి పాఠశాల ప్రారంభించి వారం రోజు కావస్తున్న ఇప్పుడు నారా లోకేష్ జులై నెలాఖరికి వేస్తామని చెప్తున్నారని ఇది ఏమాత్రం సమంజసం కాదని నాని అన్నారు. అదేవిధంగా సర్వేపల్లి రాధాకృష్ణ కిట్లు సంబంధించి కేవలం పాఠ్య పుస్తకాలు మాత్రమే పాఠశాలకు వచ్చాయని మిగతా బ్యాగు,షూ, యూనిఫామ్, షూ మిగతావి ఇంకా పాఠశాలకి చేరుకోకపోవడం వల్ల విద్యార్థులు పాత యూనిఫామ్ తోనే పాఠశాలకు రావాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ఇది మాత్రమేనని చరణ్ అన్నారు. రాష్ట్రంలో ఇంటర్మీడియట్ రిజల్ట్ వచ్చి చాలా రోజులు అయినప్పటికీ డిగ్రీ అడ్మిషన్లు ప్రక్రియ ఇంకా ప్రారంభించలేదని దీనివల్ల విద్యార్థులు అడ్మిషన్లు ప్రక్రియ ఎప్పుడు ప్రారంభం అవుతుందో తెలియక గందరగోళానికి గురవుతున్నారని, కావున వెంటనే డిగ్రీ అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభించాలని నాని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. . మరియు రాష్ట్రంలో ప్రతి



జిల్లాకి యూనివర్సిటీలు ఉన్నాయని కానీ కేవలం ఏలూరు జిల్లాలో మాత్రమే యూనివర్సిటీ లేకపోవడం చాలా విచారకరమని ఏలూరు జిల్లాలో యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని (పి డి ఎస్ యూ) డిమాండ్ చేస్తూ భవిష్యత్తులో ఉద్యమ కార్యచరణ రూపొందించుకుంటామని నాని తెలిపారు. ఈ కార్యక్రమంలో తదితరులు ఎస్కే సమీర్ జానీ, పి. ప్రదీప్, వై నవదీప్ పాల్గొన్నారు.


# తిరుమలదేవీపేటలో 'సర్' ఓటరు జాబితా సవరణ కార్యక్రమం

### పాల్గొన్న రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి తోట లక్ష్మీనారాయణ

### కూటమి నాయకులు, బి.ఎల్.వోల ఆధ్వర్యంలో ముమ్మరంగా పరిశీలన

**టి. నరసాపురం, జూన్ 17:(ప్రజా వీక్షణం)**

మండల పరిధిలోని తిరుమలదేవీపేట గ్రామంలో 'సర్' ఓటరు జాబితా సవరణ కార్యక్రమం బుధవారం అత్యంత చురుగ్గా సాగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి తోట లక్ష్మీనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గ్రామ పరిధిలోని పోలింగ్ కేంద్రాల వద్ద ఓటరు జాబితా సవరణ ప్రక్రియను ఆయన స్వయంగా పరిశీలించారు.
ఈ సందర్భంగా తోట లక్ష్మీనారాయణ స్థానిక బూత్ లెవెల్ అధికారులు (బి.ఎల్.వోలు), కూటమి నాయకులు, మరియు కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను సేకరించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే ధ్యేయంగా, జాబితాలో ఉన్న తప్పుల సవరణ, కొత్త ఓటర్ల నమోదు, మరియు మరణించిన వారి పేర్ల తొలగింపు వంటి అంశాలపై బి.ఎల్.వోలకు పలు సూచనలు చేశారు. "ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమైనది. అర్హులైన ఏ ఒక్కరూ ఓటు హక్కు కోల్పోకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో భాగస్వాములు కావాలి."అని తోట లక్ష్మీనారాయణ, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమికి చెందిన ముఖ్య నాయకులు, జనసేన, టిడిపి, బిజెపి కార్యకర్తలు, మరియు స్థానిక యువత పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని



విజయవంతం చేశారు.

# హైదరాబాద్‌లో రోడ్డుకు ట్రంప్ పేరు సరికాదు

### ఒక నియంత పేరు పెట్టడం ఎంతవరకు సబబు

### సిఎం రేవంత్ నిర్ణయాన్ని తప్పపట్టిన సిపిఎం

**న్యూఢిల్లీ,జూన్17 (ప్రజా వీక్షణం)**

హైదరాబాద్‌లోని అమెరికా రాయబార కార్యాలయం పక్కన ఉన్న రహదారికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేరు పెట్టాలన్న తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నిర్ణయాన్ని సిపిఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి ఎం.ఎ. బేబి తీవ్రంగా వ్యతిరేకించారు. ముఖ్యమంత్రి తీసుకున్న ఈ నిర్ణయంపై ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. గతంలో వియత్నాంపై అమెరికా యుద్ధం ఉధృతంగా సాగుతున్న సమయంలో, సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాట నేత హో చి మిన్ గౌరవార్థం కోల్‌కతాలోని అమెరికా రాయబార కార్యాలయం వెలుపల ఉన్న హారింగ్టన్ వీధికి ఆయన పేరు పెట్టారని ఈ సందర్భంగా బేబి గుర్తుచేశారు.

# విద్యార్థులకు ఉచిత స్టేషనరీ పంపిణీ

## కూటమి నాయకులు పూసం అంజిబాబు

**టి. నర్సాపురం, జూన్ 17:(ప్రజా వీక్షణం)**

నేటి బాలలే రేపటి పౌరులని, విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని రాష్ట్ర ఆదివాసి, సీనియర్ కూటమి నాయకులు పూసం అంజిబాబు పిలుపునిచ్చారు. బుధవారం ఉదయం 10 గంటలకు టి. నర్సాపురం మండలం గురువాయిగూడెం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (ఎంపీపీ స్కూల్) నందు విద్యార్థులకు ఉచిత విద్యా సామగ్రి పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. రామమ్మగూడెం గ్రామానికి చెందిన కూటమి సీనియర్ నాయకులు పూసం అంజిబాబు ముఖ్య అతిథిగా హాజరై, పాఠశాల ఉపాధ్యాయుల సమక్షంలో విద్యార్థులకు పెన్సిళ్లు, స్కేళ్లు, షార్పనర్లు, రబ్బర్లు, క్రేయాన్లు, పెన్నులతో కూడిన స్టేషనరీ కిట్లను తన చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేద విద్యార్థులకు అండగా నిలవాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. విద్యార్థులు ఈ వస్తువులను సద్వినియోగం చేసుకుని బాగా చదువుకోవాలని ఆకాంక్షించారు. తమ పిల్లలకు అవసరమైన స్టేషనరీని అందించినందుకు విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది పూసం అంజిబాబు గారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# శాంతి భద్రత కోసం దేవరకద్రలో రాపిడక్షన్ ఫోర్స్ కవాత్

**దేవరకద్ర జూన్ 17 ప్రజా విక్షణం**

శాంతి భద్రతల కోసం దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో బుధవారం సాయంత్రం రాపిడ్ ఆక్షన్ ఫోర్స్ గ్రామంలో కవాత్ నిర్వహించారు. శాంతి భద్రత కోసం ప్రతి ఒక్కరు కూడా సహయ సహకారాలు అందించాలని అందుకోసమే గ్రామాలలో కవాత్ నిర్వహించడం జరుగుతుందని బి వాహో తెలిపారు. గ్రామంలో పుర వీధుల గుండా కవత్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుభాని, సూరజ్, కాలేష్ చామః, ఎస్సై భాస్కర్ రెడ్డి, పోలీస్ సిబ్బంది వారు తదితరులు పాల్గొన్నారు.





# సర్కార్ బడిలో చేరిన... వార్డు మెంబర్ మంగమ్మ మనుమడు..

### - అభినందించిన గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు..

**దేవరకద్ర జున్ 17 ప్రజా విక్షణం**

దేవరకద్ర మండల పరిధిలోని లక్ష్మీపల్లి గ్రామ పంచాయితికి చెందిన సీనియర్ వార్డు మెంబర్ పాతమాలే మంగమ్మ మనుమడు బుధవారం ప్రభుత్వ పాఠశాలలో చేరారు. లక్ష్మీ పల్లి గ్రామ పంచాయితీ ఏర్పడిన నాటి నుంచి నేటి వరకు వరుసగా ఆరు సార్లు వార్డు మెంబర్ గా ఎన్నికైన పాతమాలే మంగమ్మ మనుమడు తన మనుమడు పాతమాలే శివ కుమార్ ( పాతమాలే శేఖర్ – లావణ్య ల దంపతుల కుమారుడు ) ను స్థానిక లక్ష్మీ పల్లి ప్రాథమిక పాఠశాలలో ఒకటవ తరగతి లో చేర్పించి అందరికి ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా సీనియర్ వార్డు మెంబర్ పాతమాలే మంగమ్మ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్న ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవాలని కోరారు. మెరుగైన సదుపాయాలు కలిగిన ప్రభుత్వ పాఠశాలల్లో తల్లిదండ్రులు తమ పిల్లను చేర్పించాలని విజ్ఞప్తి చేశారు. సర్కార్ పాఠశాలల్లో సుశిక్షుతులైన ఉపాధ్యాయులుంటారన్నారన్నారు. అందుకోసం ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని కోరారు. ప్రభుత్వ బడిలో తన మనుమడిని చేర్పించిన వార్డు మెంబర్ మంగమ్మ ను పాఠశాల హెచ్ యం ఎస్. కల్పన, ఉపాధ్యాయులు లయన్ అశ్విని చంద్రశేఖర్, విజయ లక్ష్మీ, నాగేశ్వర్ రెడ్డి లతో పాటు గ్రామ పెద్దలు ప్రత్యేకంగా అభిందించారు.



# కళ్యాణలక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు..

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా జూన్ 17 (ప్రజా వీక్షణం న్యూస్)

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా పెంచికల్పేట్ మరియు దహేగాం మండలాల్లోని రైతు వేదికల వద్ద దహేగాం మండలానికి చెందిన 83 మంది మరియు పెంచికల్ పేట మండలానికి చెందిన 40 మందికి కళ్యాణలక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కల్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కులను ఆడపిల్లల పెళ్లి కోసం మంజూరు చేస్తుందని తెలిపారు.ఈ పథకాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పెంచికల్పేట్ ఎమ్మార్వో రవీందర్, ఎంపీడీవో సంతోష్ రెడ్డి, దహేగాం ఎమ్మార్వో షరీఫ్, సర్పంచులు భక్తు రామచందర్, చప్పిడి రవీందర్, పొట్టే ఉమ మహేష్, అన్నం రుక్మాబాయి, బొట్టుపల్లి కృష్ణవేణి హరీష్, రాపర్తి జయ లక్ష్మీ, భాజపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






# విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి

## - సీపీఐ, బీసీ హక్కుల సాధన సమితి డిమాండ్

ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జూన్ 17 (ప్రజా వీక్షణం న్యూస్)

రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల కాలేజీ ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలను తక్షణ మే విడుదల చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ), బీసీ హక్కుల సాధన సమితి నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బత్తిని సదానందం అధ్యక్షత న బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లో అధికారు లకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ హనుమకొండ జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి నేదునూరి రాజమౌళి మాట్లాడుతూ విద్యాభివృద్ధి కోసం రాష్ట్ర బడ్జెట్‌లో కనీసం 20 శాతం నిధులు కేటాయించాలని కోరారు. విద్యాశాఖకు ప్రత్యేక మంత్రి ని నియమించి విద్యారంగ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. సమాజ అభివృద్ధి విద్యాభివృద్ధిపైనే ఆధారపడి ఉంటుందని, అన్ని వర్గాల ప్రజలకు నాణ్య మైన విద్య అందినప్పుడే సమగ్ర అభివృద్ధి సాధ్య మవుతుందని పేర్కొన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించక పోవడంతో పేద, బడుగు, బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు తీవ్ర ఇబ్బందు లు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదిక న ఫీజు బకాయిలను విడుదల చేసి విద్యార్థులను ఆదుకోవాలని కోరారు. కాలేజీ యాజ



మాన్యాలు మానవతా దృక్పథంతో విద్యార్థులకు అవసరమైన సర్టిఫికెట్లను ఎటువంటి ఆంక్షలు లేకుండా వెంటనే అందజేయాలని విజ్ఞప్తి చేశారు. పెరిగిన ధరలకు అనుగుణంగా విద్యార్థుల స్కాలర్‌షిప్‌లు, మెస్ ఛార్జీలను పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తమ డిమాండ్లను ప్రభుత్వం పట్టించుకోకపోతే బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్య క్రమంలో వెంకటేశ్వర్లు, ప్రదీప్, మాదాసు బాబు తదితరులు పాల్గొన్నారు.

# కుక్కునూరులో ఘోర రోడ్డు ప్రమాదం: ఛత్తీస్‌గఢ్ కూలీ మృతి

కుక్కునూరు, జూన్ 17:(ప్రజా వీక్షణం)

ఏలూరు జిల్లా కుక్కునూరు మండల పరిధిలోని బోనగిరి గ్రామ సమీపంలో మధ్యాహ్నం సమయంలో జరిగిన ఒక రోడ్డు ప్రమాదంలో ఛత్తీస్‌గఢ్‌కు చెందిన ఓ వలస కూలీ అక్కడికక్కడే తీవ్రంగా గాయపడి, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోలీసులు మరియు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... ఛత్తీస్‌గఢ్ రాష్ట్రానికి చెందిన పొడియం మోటు (34) అనే గుత్తికోయ కూలీ, యూకలిప్టస్ మొక్కల పనుల నిమిత్తం మూడు వారాల క్రితం కుక్కునూరు మండలం భువనగిరి గ్రామానికి వలస వచ్చాడు. ఈ క్రమంలో మంగళవారం మధ్యాహ్నం యూకలిప్టస్ మొక్కలను లోడ్ చేసుకుని బొలెరో వాహనం (నెం. ు+ 37 ు 0188)లో తిరిగి వస్తున్నాడు.వాహనం బోనగిరి గ్రామంలోని గోర్ల మురళీకృష్ణ యూకలిప్టస్ నర్సరీ వద్దకు చేరుకోగానే,



లోపలికి మలుపు తిరిగేందుకు డ్రైవర్ వాహనాన్ని నెమ్మదించాడు. అదే సమయంలో వెనుక నుంచి అతివేగంగా, నిర్లక్ష్యంగా దూసుకొచ్చిన



ఒక గూడ్స్ ఆటో (నెం. ు+ 04 ు 0313) బొలెరో వాహనం వెనుక భాగాన్ని బలంగా ఢీకొట్టింది.ఈ ప్రమాద తీవ్రతకు బొలెరో వెనుక భాగంలో కూర్చున్న పొడియం మోటుకు తలకు, కుడి కాలుకు తీవ్ర రక్తగాయాలయ్యాయి.ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. క్షతగాత్రుడిని తక్షణమే భద్రాచలంలోని కిమ్స్ ఆసుపత్రికి తరలించారు. అయితే, అక్కడ అత్యవసర విభాగంలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి పొడియం మోటు మృతి చెందాడు. మృతుడి సోదరుడు పొడియం లచ్చు ఇచ్చిన రాతపూర్వక ఫిర్యాదు మేరకు కుక్కునూరు పోలీసులు కేసు నమోదు చేశారు. ప్రమాదానికి కారణమైన గూడ్స్ ఆటో డ్రైవర్‌పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, కేసు దర్యాప్తులో ఉందని పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# కారుపై పడ్డ ప్రహారి గోడ.. ఇద్దరు మృతి..

దేవరకద్ర జూన్ 17 ప్రజా విక్షణం

దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో అతి భీకరంగా గాలి ధూళి వర్షానికి ప్రహరీ గోడ కారుపై పడగా అందులో ఉన్న ఇద్దరు వ్యక్తులు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. భారత్ మాల పనిలో ఉన్న సివిల్ ఇంజనీరింగ్ జగన్నాథ్ రెడ్డి, డ్రైవర్ సంతోష్, అద్దె భవనం వద్దా కారు నిల్చుకొని ఉండగా అకస్మాత్తుగా కురిసిన వర్షానికి ఆ సమయంలో నిర్మాణంలో ఉన్న ఒక భవనం పైనుంచి ప్రహరీ గోడ కూలి కారుపై పడగా అందులో ఉన్న ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతి చెందిన వారిని జిల్లా ఆసుపత్రికి తరలించారు. అలాగే కరెంటు రైలుకు సంబంధించి ఆ వైర్లపై వర్షానికి చెట్లు పడగా కరెంట్ రైలు రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. మొత్తం మీద ఇటువంటి ఈదురుగాలి వడగండ్ల వానతో కూడిన వర్షం ఎప్పుడు పడలేదని ఇదే మొదటిసారి అని ప్రజలు అంటున్నారు. దీనివలన కరెంటు స్తంభాలు కూడా కొన్ని విరిగిపోయినట్లు అధికారులు తెలిపారు.





# హన్మకొండలో ఆధార్ సేవా కేంద్రం ప్రారంభం

## - విద్యార్థుల బయోమెట్రిక్ అప్‌డేట్లకు ప్రత్యేక చర్యలు

ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జూన్ 17 (ప్రజా వీక్షణం న్యూస్)

హనుమకొండ జిల్లాలో 5 నుంచి 17 సం..ల వయస్సు గల విద్యార్థుల ఆధార్ బయోమెట్రిక్ అప్‌డేట్ల నమోదు ప్రక్రియను వేగ వంతం చేయడానికి ఆధార్ సేవా కేంద్రాన్ని బుధవారం ఘనంగా ప్రారంభించారు.జిల్లాలోని అన్ని పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థుల వేలి ముద్రలు ఇతర బయోమెట్రిక్ వివరాల అప్‌డేట్ కోసం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తు న్నారు. ఈ కార్యక్రమ నిర్వహణ బాధ్యతలను బ్యాట్రానిక్స్ ఏజెన్సీకి అప్ప గించగా, జిల్లాకు మొత్తం 22 ఆధార్ కిట్లను కేటాయించా రు ప్రస్తుతం 13 మంది ఆప రేటర్లు విధుల్లో చేరగా, మరో ఐదుగురు త్వరలో చేరను న్నట్లు అధికారులు తెలిపారు. జిల్లాలో గత సంవత్సరం నుంచే ఈ కార్యక్రమం కొనసాగుతున్న ప్పటికీ, ప్రస్తుతం 31,052 మంది విద్యార్థుల ఆధార్ బయోమెట్రిక్ అప్‌డేట్లు పెండింగ్‌లో ఉన్నట్లు వెల్ల డించారు. పుట్టిన సమయం లో పిల్లల వేలిముద్రలు పూర్తి స్థాయిలో అభివృద్ధి చెందక పోవడంతో, 5 నుంచి 17 సంవత్స రాల మధ్య తప్పని సరిగా బయోమెట్రిక్ వివరాల ను తిరిగి నమోదు చేయాల ని కేంద్ర ప్రభుత్వం నిర్దేశించి న నేపథ్యంలో ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు.జిల్లాలోని ప్రతి పాఠశాల, కళాశాలను సందర్శించి అప్‌డేట్ ప్రక్రియ నిర్వహిం చేందుకు అన్ని ఆధార్ కిట్లను వినియోగించాలని జిల్లా విద్యాశాఖాధికారి ఎల్.వి. గిరిరాజ్




గౌడ్ ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, ఆధార్ సేవా కేంద్రం ద్వారా పెండింగ్‌లో ఉన్న అప్‌డేట్లను త్వరిత గతిన పూర్తి చేయడంతో పాటు విద్యార్థులు, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించగలమని తెలిపారు.కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు ఆధార్ సేవల ప్రాముఖ్యతను వివరించి, కేంద్రం విజయవంతంగా పనిచేసి ప్రజలకు మరింత చేరువ కావాలని ఆకాంక్షించారు.

# ఎల్‌నినో ప్రభావంతో మళ్లీ పెరిగిన ఉష్ణోగ్రతలు

## నైతురు ప్రవేశించినా కురియని చినుకులు

## మరో వారంపాటు ఇదే పరిస్థితి ఉంటుందన్న ఐఎండి

న్యూఢిల్లీ,జూన్17 (ప్రజా వీక్షణం)

ఎల్‌నినో ప్రభావంతో దేశంలోని పలు ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు పెరుగు తున్నాయి. తెలంగాణలో వచ్చే నాలుగు రోజుల పాటు తీవ్ర వడగాల్పులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. నైరుతి రుతుపవనాలు దేశంలోని మరిన్ని ప్రాంతాలకు విస్తరిస్తున్నప్పటికీ కనీసం మరో వారం రోజులపాటు విస్తృతమైన వర్షపాతం తక్కువగానే ఉండే అవకాశం ఉంది. జూన్ 23 ప్రాంతంలో పరిస్థితులు మెరుగుపడటం ప్రారంభమయ్యే వరకు వర్షాలు అంతంత మాత్రంగానే ఉంటాయని వాతావరణ పరిస్థితులు సూచిస్తున్నాయి.

# నేటినుంచి శుభముహూర్తాలు

## మోగనున్న పెళ్లి బాజాలు

## పశ్చిమాసియా యుద్ధంతో పెరిగిన ఖర్చులు

విజయవాడ,జూన్17 (ప్రజా వీక్షణం)



తెలుగు లోగిళ్లల్లో పెళ్లి బాజాల సందడి మొదలైంది. గత నెలన్నర రోజులుగా అధిక జ్యేష్ఠ మాసాల వల్ల ఆగిపోయిన శుభకార్యాల హడావుడి ఇప్పుడిప్పుడే ఊపందు కుంటోంది. జూన్ 15 నుంచి నిజ జ్యేష్ఠ మాసం ప్రవేశించడంతో పెళ్లిళ్ల హడావుడి షురూ అయ్యింది. జూన్ 18 నుంచి జులై 9 వరకు మాత్రమే పరిమితంగా శుభ ముహూర్తాలు ఉన్నాయి. ఆ తర్వాత మళ్లీ జులై 15 నుంచి ఆషాఢమాసం, గురుమూఢం మొదలై ఆగస్టు 15 వరకు బ్రేక్ పడనుంది. తిరిగి శ్రావణ మాసం వస్తేనే గానీ మళ్లీ శుభకార్యాలు జరగవు. ఈ కాస్త గ్యాప్‌లోనే పెళ్లిళ్లు కానిచ్చేయాలని అందరూ ఒకేసారి ప్రయత్నిస్తుండటంతో మార్కెట్లో విపరీతమైన పోటీ ఏర్పడింది. సమయం తక్కువగా ఉండటాన్ని ఆసరాగా చేసుకుని పురోహితులు, ఫంక్షన్ హాళ్ల యజమానులు, డెకరేటర్లు అందరూ డిమాండ్‌ను బట్టి రేట్లు పెంచేస్తున్నారు. అయితే, ఈ సంతోషాల వెనుక పెళ్లి పెద్దలకు ఒక పెద్ద బ్జడెట్ సవాల్ ఎదురవుతోంది. ప్రస్తుతం చేతిలో ఉన్న సమయం చాలా తక్కువగా ఉండటమే ఇందుకు ప్రధాన కారణం. మరోవైపు అంతర్జాతీయంగా అమెరికా–ఇరాన్ ఉద్రిక్తతల ప్రభావం తెలుగు లోగిళ్ల పెళ్లిళ్లపై గట్టిగానే పడుతోంది. యుద్ధ వాతావరణం వల్ల పెట్రోల్, డీజిల్ ధరలు పెరగడంతో రవాణా ఖర్చులు, వాహనాల కిరాయిలు భారీగా పెరిగాయి. అలాగే కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల ధరల పెరుగుదలను సాకుగా చూపిస్తూ క్యాటరింగ్ నిర్వాహకులు ప్లేటు ధరలను పెంచేశారు. సమాజంలో హోదా కోసం కనీసం పాతిక రకాల వంటకాలతో విందు వడ్డించడం రివాజుగా మారడంతో, ఇప్పుడు ప్లేటు ధర కనీసం రూ.500 దాటుతోంది. వీటన్నింటికీ మించి మధ్యతరగతి, పేద కుటుంబాలకు పెళ్లిలో అత్యంత కీలకమైన బంగారం కొనుగోలు భారంగా మారింది. సాంప్రదాయం ప్రకారం మంగళసూత్రాలు, గొలుసు, కమ్మలు, గాజులు వంటి కనీస అవసరాల కోసమే 5–6 తులాలు కొనాల్సి వస్తోంది. ఏడాది క్రితంతో పోలిస్తే పసిడి ధరలు విపరీతంగా పెరగడం వల్ల, కేవలం బంగారం కొనుగోలుకే ఇప్పుడు రూ.7–8 లక్షలు అవుతోంది.

# ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడండి..

## అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే







దేవరకద్ర జూన్ 17 ప్రజా విక్షణం

ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానిక ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ఆదేశించారు. బుధవారం సాయంత్రం దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో ఈదురుగాలు వడగండ్లతో కురిసిన భారీ వర్షానికి చెట్లు విరిగిపోవడం పట్ల ఈ విషయాన్ని స్థానిక నాయకులు ఎమ్మెల్యేకు సమాచారంతో ఇవ్వడంతో హుటాహుటిన దేవరకద్రకు చేరు కున్నారు. స్థానిక పోచమ్మ దేవాలయం వద్ద, అలాగే ఎరుకలి వాడలో వర్షానికి చెట్లు కూలిపోవడం పట్ల అక్కడ జరుగుతున్న పనులను దగ్గర ఉండి ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ వర్షాలకు ఎటువంటి ప్రజలకు ప్రాణ నష్టం జరగకుండా ఉండేందుకు అధికారులు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన తెలిపారు. ఎమ్మెల్యే వెంట మున్సిపల్ చైర్ పర్సన్ దమయంతి గోవర్ధన్ రెడ్డి, వైస్ చైర్మన్ యుగంధర్ రెడ్డి, రెండో వార్డ్ కౌన్సిలర్ భీమయ్య, ఏడో వార్డు కౌన్సిలర్ బీరప్ప, అంజన్ కుమార్ రెడ్డి, నరసింహారెడ్డి, సయ్యద్ ఫర్ అలీ, రామాంజనేయులు, రాఘవేందర్, బాలరాజు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మున్సిపల్ అధికారులు మరియు సిబ్బంది వారు పాల్గొన్నారు.

# ఘనంగా ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం

ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జూన్ 17 (ప్రజా వీక్షణం న్యూస్)

ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇల్లు పథకం కింద నిర్మించిన గృహాన్ని లబ్ధి దారురాలు ఐత మహాలక్ష్మి కుటుంబం బుధవారం గృహ ప్రవేశం నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎల్కతుర్తి మండల ఎంపీడీవో ఎన్. విజయ్ కుమార్ రిబ్బన్ కట్ చేసి గృహాన్ని ప్రారంభించా రు. ఈ సందర్భంగా ఎల్క తుర్తి గ్రామ శాఖ కాంగ్రెస్ అధ్యక్షుడు శీలం అనిల్ కుమార్, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ గోడిశాల రాజయ్య గౌడ్, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు కడారి సురేందర్, జిల్లా కాంగ్రెస్ యువజన నాయకుడు డాక్టర్ బొల్లిపోగు రమేష్ బాబు, కాంగ్రెస్ కిసాన్ సెల్ సీనియర్ నాయకుడు ఎల కంటి మల్లాచారి, యూత్ కాంగ్రెస్ నాయకుడు వీణవం క రమేష్ చారి, గ్రామ పెద్ద పాములపర్తి రాజ్ కుమార్, జిల్లా కాంగ్రెస్ నాయకుడు శనిగరపు వెంకటేష్ తదితరు లు పాల్గొన్నారు. గృహ ప్రవేశం సందర్భంగా ఐత మహాలక్ష్మి, శివ బబ్లు కుటుంబ సభ్యులను అతిథులు శాలువాలతో సన్మానించి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహాలక్ష్మి మాట్లాడుతూ, "ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా మా సొంతింటి కల నెరవేరింది. నిరుపేద కుటుంబమైన మాకు ఇల్లు మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వం, మంత్రి పొన్నం ప్రభాకర్‌కు కృతజ్ఞతలు" అని తెలిపారు. పేద కుటుంబాలకు గృహ వసతి కల్పించడంలో ఇందిరమ్మ ఇల్లు పథకం ఎంతో ఉప యోగకరంగా ఉందని పలువురు నాయకులు పేర్కొన్నారు.



# అభిమాని కోరిక తీర్చిన జనసేనాని

- నిరంజన్‌ను ఇంటికెళ్లి పరామర్శించిన పవన్ కళ్యాణ్
- వైద్య ఖర్చులకు రూ. లక్ష సాయం
- కుటుంబానికి అండగా ఉంటామని భరోసా







ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జూన్ 17 (ప్రజా వీక్షణం న్యూస్)

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్య మంత్రి, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ మరోసారి తన మానవత్వా న్ని చాటుకున్నా రు. అరుదై న జన్యు పరమైన వ్యాధితో బాధపడుతూ మంచానికే పరిమితమైన తన వీరాభి మాని నిరంజన్ కోరికను తెలుసుకున్న ఆయన బుధ వారం హన్మకొండకు చేరు కుని స్వయంగా పరామర్శిం చారు. హనుమకొండ నగరం లోని హనుమాన్‌నగర్‌కు చెందిన 17 ఏళ్ల నిరంజన్ 'డుచెన్ మస్కులర్ డిస్ట్రోఫీ' అనే ప్రాణాంతక నరాల వ్యాధితో బాధపడుతున్నా డు. శారీరక ఎదుగు దల దెబ్బతినడంతో చాలాకాలం గా ఇంటికే పరిమితమయ్యా డు. ఈ పరిస్థితుల్లో తన అభిమాన నాయకుడు పవన్ కళ్యాణ్‌ను ఒక్క సారైనా కలవాలన్న కోరికను కుటుంబ సభ్యుల వద్ద వ్యక్తం చేశాడు. ఈ విషయం జనసేన నాయకుల ద్వారా పవన్ కళ్యాణ్ దృష్టికి చేరడంతో ఆయన వెంటనే స్పందించి బుధవారం నిరంజన్ నివాసానికి చేరుకున్న పవన్ కళ్యాణ్ దాదాపు 45 నిమిషాల పాటు బాలుడితో పాటు కుటుంబ సభ్యులతో ఆప్యా యంగా మాట్లాడారు. నిరంజ న్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని ధైర్యంచెప్పారు. అభిమాన నాయకుడిని ప్రత్యక్షంగా కలుసుకోవడం తో నిరంజన్ ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. ఈ సందర్భంగా వైద్య చికిత్సలకు ఉపయోగ పడేలా రూ. 1 లక్ష ఆర్థిక సాయం అందజేసిన పవన్ కళ్యాణ్, భగవంతుని తీర్థ ప్రసాదాలను అందించారు. నిరంజన్ త్వరగా కోలుకోవా లని ఆకాంక్షిస్తూ, అతని ఆరోగ్యం కోసం వరంగల్ భద్రకాళీ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తానని తెలిపారు. నిరంజన్ కుటుంబ ఆర్థిక పరిస్థితిని తెలుసుకున్న పవన్ కళ్యాణ్, వారికి స్థిరమైన జీవనోపాధి కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలని జనసేన తెలంగాణ నాయ కత్వానికి సూచించారు. కుటుంబానికి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు క్యాంటీన్ ఏర్పాటు వంటి అంశాలను పరిశీలించాలని పేర్కొన్నారు. పవన్ కళ్యాణ్ రాకతో నిరంజన్ కుటుంబ సభ్యులు భావోద్వేగానికి గురికాగా, స్థానిక జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హర్షం వ్యక్తం చేశారు. ఆయనను చూసేందుకు పెద్ద సంఖ్యలో అభిమానులు తరలివచ్చారు. దీంతో హనుమాన్‌నగర్ ప్రాంతంలో సందడి వాతావరణం నెలకొంది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. అభిమాని కోరికను గౌరవించి స్వయంగా ఇంటికెళ్లి పరామర్శించిన పవన్ కళ్యాణ్ చర్యపై స్థానికులు ప్రశంసలు కురిపిస్తున్నారు. మానవతా దృక్పథంతో ఆయన వ్యవహరించిన తీరు పలువురి మనసులను హత్తుకుంది.

# అధికారులు అప్రమత్తంగా ఉండాలి

## - ఎమ్మెల్యే జిఎంఆర్..

దేవరకద్ర. జూన్ 17 ప్రజా వి క్షణం

దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో బుధవారం సాయంత్రం గాలి, వాన బీభత్సం కారణంగా ఇద్దరు ప్రాణాలు కోల్పోయారన్న విషయం తెలుసుకుని హుటాహుటిన దేవరకద్ర చేరుకుని, ఆ ప్రాంతాన్ని పరిశీలించి, గాలి, వాన కారణంగా పెద్ద ఎత్తున చెట్లు నేలకొరిగి విద్యుత్ అంతరాయం ఏర్పడడంతో తక్షణమే విద్యుత్ మరమ్మత్తు పనులు చేపట్టి, త్వరగా పట్టణానికి కరెంట్ సప్లై చేయాలని అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి. అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలన్నారు.







# వాటర్ల జాబితాలో మార్పులు చేర్పులపై అప్రమత్తంగా ఉండాలి

## - తెదేపా నియోజకవర్గ ఇంచార్జ్ వలవల మల్లిఖార్జునరావు (బాబ్జి)

తాడేపల్లిగూడెం ప్రతినిది జూన్ 17 (ప్రజా వీక్షణం)

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు తెదేపా నియోజకవర్గ ఇంచార్జ్, భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు చైర్మన్ సంక్షేమ బోర్డ్ చైర్మన్ వలవల మల్లిఖార్జునరావు (బాబ్జి) అధ్యక్షతన తెదేపా నియోజకవర్గ స్థాయి సమావేశాన్ని స్థానిక కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వలవల మల్లిఖార్జునరావు (బాబ్జి) మాట్లాడుతూ ఓటర్ జాబితాలో చేస్తున్నటువంటి మార్పులు, చేర్పులపై నాయకులు, కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యకర్తలు ఎదుర్కొంటున్న అన్ని రకాల సమస్యలను అధిష్టానం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని వివరించారు. ఈ కార్యక్రమంలో గొర్రెల శ్రీధర్, పోతుల అన్నవరం, పరిమి రవికుమార్, పట్నాల రాంపండు, ముప్పిడి రమేష్, గురూజు సూరిబాబు, కిలపర్తి వెంకట్రావు, ఎరుబండి సతీష్, కాకర్ల సుభద్ర తదితరులు పాల్గొన్నారు.






GENERAL NEWS
ప్రజావీక్షణం దినపత్రిక
18 గురువారం, జూన్ 2026
10
www.prajaveekshanam.in

# సుదన్‌పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణాని కి భూమిపూజ

ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జూన్ 17 (ప్రజా వీక్షణం న్యూస్)

హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం సుదన్‌పల్లి గ్రామానికి చెందిన కోడెపాక స్వప్న సాగర్‌కు మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులకు బుధవారం భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఆకారపు లక్ష్మి, ఉప సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, స్థానిక ప్రజాప్రతి నిధులు, గ్రామస్తులు పాల్గొని ఇంటి నిర్మాణ పనులను ప్రారంభించారు. సర్పంచ్ ఆకారపు లక్ష్మి మాట్లాడు తూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ గృహ పథకం ద్వారా పేద, మధ్యతరగతి కుటుంబాల సొంతింటి కల సాకారమవు తోందని అన్నారు. ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకుని ఇంటి నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసుకో వాలని సూచించారు. లబ్ధి దారుడు కోడెపాక స్వప్న సాగర్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఇంటి నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేసుకునేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోడెపాక ప్రమీల, సారయ్య, ప్రశాంత్, శ్రీకాంత్, నరేష్, మహేందర్ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.



# దేవరకద్రలో గాలివాన బీభత్సం... బొలెరోపై గోడ కూలి ఇద్దరి దుర్మరణం...

దేవరకద్ర, జూన్ 17 ప్రజా విక్షణం

దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో బుధవారం సాయంత్రం ఆకస్మికంగా వీచిన ఈదురుగాలులు, వడగండ్ల వాన బీభత్సం సృష్టించింది. ఈ ఘటనలో నిర్మాణంలో ఉన్న భవనం పైభాగం గోడ కూలి బొలెరో వాహనంపై పడటంతో ఇద్దరు వ్యక్తులు మృతి చెందారు. వివరాల ప్రకారం, భారత్ మాల రహదారి ప్రాజెక్టుకు సంబంధించిన సిబ్బంది ప్రయాణిస్తున్న బొలెరో వాహనం నిర్మాణంలో ఉన్న ఇంటి పక్కన పార్క్ చేసి ఉండగా, బలమైన గాలులకు రెండు అంతస్తుల ఎత్తులో ఉన్న గోడ ఒక్కసారిగా కూలి వాహనంపై పడింది. దీంతో వాహనం పూర్తిగా ధ్వంసమై, అందులో ఉన్న ఇద్దరు వ్యక్తులు చిక్కుకుపోయారు. స్థానికులు, పోలీసులు తీవ్రంగా శ్రమించి వారిని బయటకు తీసి అంబులెన్స్‌లో జిల్లా ఆసుపత్రికి తరలించారు. అయితే తీవ్ర గాయాల కారణంగా ఆసుపత్రికి తీసుకెళ్తుండగా మార్గమధ్యంలోనే ఇద్దరూ మృతి చెందారు. మృతులు చిత్తూరు జిల్లాకు చెందిన జగన్నాథ్ రెడ్డి (40), అకౌంటెంట్‌గా పనిచేస్తున్న వ్యక్తిగా, అలాగే పశ్చిమ బెంగాల్‌కు చెందిన సంతోష్ (42), డ్రైవర్‌గా గుర్తించారు. ఈ విషాద ఘటనతో దేవరకద్రలో విషాద ఛాయలు అలుముకున్నాయి. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.




# పిడుగుపాటుకు 57 మేకలు మృతి ఆదుకోవాలని బాధితుల ఆవేదన

పోలవరం, జూన్ 17 (ప్రజా వీక్షణం):

పోలవరం జిల్లా వీఆర్ పురం మండలం కొప్పల్లి గ్రామంలో బుధవారం చోటుచేసుకున్న ఘోర పిడుగుపాటు ఘటనలో ఏకంగా 57 మేకలు అక్కడికక్కడే మృతి చెందాయి. ఈ ఘటనతో గ్రామంలో ఒకేసారి విషాద ఛాయలు అలముకున్నాయి. గ్రామానికి చెందిన కారం మరయ్య, సీతారామయ్య, సీతయ్య, ఉయిక లక్ష్మయ్య, సరియం లక్ష్మయ్య, ఆసు సినమ్మి అనే రైతులు రోజువారీలాగే తమ మేకలను మేతకు తీసుకెళ్లారు. ఈ క్రమంలో ఒక్కసారిగా వాతావరణం మారిపోయి, భారీ శబ్దంతో పిడుగు పడింది. ఈ ప్రమాదంలో సుమారు 57 మేకలు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాయి. "మేము నమ్ముకున్న జీవాలు కళ్లముందే ప్రాణాలు విడవడం మమ్మల్ని కోలుకోలేని దెబ్బతీసింది. మాకు వేరే ఆధారం లేదు. ప్రభుత్వమే పెద్ద మనసు చేసుకుని నష్టపరిహారం అందించి మమ్మల్ని ఆదుకోవాలి." అని బాధిత రైతులు తమ బాధను చెప్పుకున్నారు. జీవనోపాధిగా నమ్ముకున్న మేకలు గుంపులు గుంపులుగా మృత్యువాత పడటంతో బాధితులు కన్నీరుమున్నీరవుతున్నారు. ఒక్కో మేక విలువ వేలల్లో ఉంటుందని, ఈ నష్టం తమ కుటుంబాలను రోడ్డున పడేసిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమాచారం అందుకున్న స్థానిక అధికారులు ఘటనా స్థలాన్ని పరిశీలించి, నష్టాన్ని అంచనా వేస్తున్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి, బాధిత రైతు కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని గ్రామస్తులు, స్థానిక నేతలు కోరారు.



# యూరియా నిల్వలు, పంట మార్పిడిపై ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలి

## - జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జూన్ 17 (ప్రజా వీక్షణం న్యూస్)

రానున్న వ్యవసాయ సీజన్ ను దృష్టిలో ఉంచుకుని యూరియా ఎరువుల సరఫరాకు ముందస్తు ప్రణాళి కలు సిద్ధం చేయాలని, వాతా వరణ పరిస్థితులకు అను గుణంగా రైతులకు పంట మార్పిడిపై అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సంబం ధిత అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్ కాన్ఫ రెన్స్ హాల్లో బుధవారం వ్యవ సాయ అనుబంధ శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ పాల్గొని ఖరీఫ్ సీజన్ లో ఎరువులు, విత్తనాల కొరత తలెత్తకుండా అవసర మైన నిల్వలను ముందుగా నే అందుబాటులో ఉంచాల ని సూచించారు. యూరియా పంపిణీపై నిరంతర పర్య వేక్షణ చేపట్టి రైతులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితు లు, వర్షపాతం అంచనాలను పరిగణనలోకి తీసుకుని ప్రత్యామ్నాయ పంటలు, పంట మార్పిడిపై రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని చెప్పారు. వ్యవసాయ, ఉద్యానవన, సహకార తదితర శాఖలు సమన్వయంతో పనిచేసి రైతులకు సకాలంలో సల హాలు అందించాలని ఆదేశించారు.



వ్యవసాయ అనుబంధ శాఖల ద్వారా అమలవుతున్న కార్యక్రమాలు, సీజన్‌కు సంబంధించిన ఏర్పాట్లపై అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఈ సమా వేశం లో అదనపు కలెక్టర్ రెవెన్యూ జి సంధ్యారాణి అదనపు కలెక్టర్ లోకల్ బాడీ వైవి గణేష్, వ్యవసాయ శాఖ అధికారి విజయనిర్మల, ఉద్యానవన శాఖ అధికారి శ్రీనివాసరావు, డి సి ఓ నీరజ, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఆక్వాకల్చర్ డెవలప్మెంట్ అథారిటీని ఏర్పాటు చేసి ఆక్వా రైతులను ఆదుకున్న ఘనత జగన్మోహన్ రెడ్డిదే

## - వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త వడ్డీ రఘురాం నాయుడు

తాడేపల్లిగూడెం ప్రతినిది జూన్ 17 (ప్రజా వీక్షణం)

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో ఆక్వాకల్చర్ డెవలప్మెంట్ అథారిటీని ఏర్పాటు చేసి ఆక్వా రైతులను ఆదుకున్న ఘనత మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డికే దక్కు తుందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త, ఆక్వా కల్చర్ డెవలప్మెంట్ అథారిటీ మాజీ వైస్ చైర్మన్ వడ్డీ రఘురాం నాయుడు కొనియాడారు. స్థానిక సవిత్రుపేటలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాడేపల్లిలోని వైసీపీ కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అధ్యక్షతన రాష్ట్రంలోని ఆక్వా రైతులు ఎదుర్కొం టున్న సమస్యలపై సమీక్ష సమావేశం నిర్వహించామని, ఆక్వా రైతు సంఘ నాయకులు, ఫ్రాన్ ఫెడరేషన్ నాయకులు వారు ఎదుర్కొంటున్న సమస్యల గురించి తెలియజేశా రన్నారు. కూటమి ప్రభుత్వంలో ఆక్వా రంగం దారుణంగా నష్టపోతుందని వారి సమస్యలు గురించి మాట్లాడా రన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఏర్పాటుచేసిన ఆక్వాకల్చర్ డెవల ప్మెంట్ అథారిటీ ఆక్వా రంగానికి సంజీవనిలా ఉండేదని, ప్రస్తుతం ఆ పరిస్థితి లేకపోవటంతో ఆక్వా రైతులు తీవ్ర నష్టాలను చవిచూడాల్సిన పరిస్థితి నెలకొందని ఆవేదనను వ్యక్తం చేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో కార్పొరేషన్ పెట్టక పోయినా, విద్యుత్ ను యూనిట్ కి రూ1.50 పైసలకే రాయితీ ఇవ్వక పోయినా ఆక్వా రంగం మనుగడ ప్రశ్నార్థకంగా మిగిలేదని చెప్పారు. 30 ఏళ్లు పైబడి ఆక్వా రంగంలో అనుభవం ఉన్న రైతులు వారి కష్టాలను జగన్మోహన్ రెడ్డికి చెప్పు కున్నారన్నారన్నారు. ఆక్వా కల్చర్ డెవలప్మెంట్ అథారిటీ భారతదేశంలో ఎక్కడ లేదని, ఒక్క ఆంధ్రప్రదేశ్ లోనే గత వైసిపి ప్రభుత్వంలో ఏర్పాటుచేసి రైతులను ఆదుకున్న ఘనత జగన్మోహన్ రెడ్డిదన్నారు. 40 ఏళ్ల అనుభవం ఉందని, ఆక్వా రంగాన్ని తానే పైకి తీసుకొచ్చానని, టెలిఫోన్ తానే కనిపెట్టానని, హైటెక్ సిటీని తానే కట్టానని చెప్పుకునే నాయకులకు దేశంలో రూ 46 వేల కోట్ల ఎగు మతులుజరుగుతుంటే పట్టించు కోవాలని తెలియదా అని ప్రశ్నించారు. ఒక్క ఆంధ్ర రాష్ట్రంలోనే రూ 36000 కోట్ల రూపాయల ఎగుమతి జరుగుతుంటే ఈ రంగంపై ఎంతో శ్రద్ధ చూపించాలని, కానీ కూటమి ప్రభుత్వం ఇవేమి పట్టించుకోకపోవటం సిగ్గుచేటన్నారు. వైసీపి ప్రభుత్వ హయాంలో రూ 2.85పైసలు పెంచితే రూ రెండువేల కోట్లు జె ట్యాక్స్ అందాయని కొంతమంది నాయకులు ఇష్టమొచ్చినట్లు మాట్లాడారని, కూటమి ప్రభుత్వం వనామి కల్చర్ కి రూ 10 రూపాయలు, టైగర్ కల్చర్ ఫీడ్ కి రూ12 రూపాయలు చొప్పున




పెంచారని ఇందులో సిబిఎన్ టాక్స్, లోకేష్ టాక్స్ ఎంత, ఎన్ని వేల కోట్లు చేతులు మారాయో ఆక్వారైతులకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఒక్క రూపాయి కూడా తీసుకోలేదని చెప్పారంటే వెంటనే పెంచిన రేట్లు తగ్గించి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని వడ్డీ రఘురాం నాయుడు డిమాండ్ చేశారు.

# పెనుగంచిప్రోలులో మద్యం బెల్టు షాపులపై ఎక్సైజ్ దాడులు

## - ఇద్దరు మహిళల అరెస్ట్, 30 మద్యం సీసాలు స్వాధీనం

పెనుగంచిప్రోలు, జూన్ 17 (ప్రజావీక్షణం):

ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నందిగామ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని పెనుగంచి ప్రోలు మండలంలో బుధవారం ఎక్సైజ్ అధికారులు ముమ్మర దాడులు నిర్వ హించారు. మండలంలోని పెనుగంచి ప్రోలు, అనిగండ్లపాడు, శివాపురం గ్రామాల్లో ఈ తనిఖీలు చేపట్టారు. ఈ దాడుల్లో భాగంగా పెనుగంచి ప్రోలులోని ప్రముఖ తిరుపతమ్మ అమ్మవారి ఆలయం వెనుక భాగంలో గుట్టుచప్పుడు కాకుండా మొబైల్ సేల్స్ (సంచార పద్ధతిలో) నిర్వహిస్తూ మద్యం విక్రయిస్తున్న ఇద్దరు మహి ళలను అధికారులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి 30 మద్యం సీసాలను స్వాధీనం చేసుకుని, వారిపై జ=.చీా. 40/26, జ=.చీా. 44/26 ఖ/ా. 34(ఛ) ాూా ఎక్సైజ్ యాక్ట్ కింద కేసులు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. బహిరంగ మద్యపాన బాబులపై నిఘా మండలంలో బెల్టు షాపుల నిర్మూ లనతో పాటు బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై కూడా అధికారులు కఠిన చర్యలు చేపట్టారు. నందిగామ గాంధీ బొమ్మ సెంటర్ వద్ద బహిరంగంగా మద్యపానం సేవించి ప్రజలకు అసౌకర్యం కలిగిస్తున్న ఇద్దరు వ్యక్తులను ఎక్సైజ్ పోలీసులు అదుపు లోకి తీసుకున్నారు. వారిపై కేసులు నమోదు చేశారు. ప్రభుత్వం, ఉన్నతాధి కారుల ఆదేశాల ప్రకారం మండ లంలో అక్రమ మద్యం విక్రయాలు, బెల్టు షాపులపై నిరంతరం నిఘా ఉంటుందని అధికారులు హెచ్చరిం చారు. చట్టవ్యతిరేకంగా మద్యం అమ్మినా, బహిరంగ ప్రదేశాల్లో తాగి అలజడి సృష్టించినా ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎ. రమాదేవి, సబ్ ఇన్స్పెక్టర్ జె. యుగంధర్ మరియు ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.



# ట్రాక్టర్ ట్రక్కు చోరీ కేసులో ముగ్గురు నిందితుల అరెస్ట్

## రూ. లక్షల విలువైన చోరీ సొత్తు స్వాధీనం

## నిందితులకు దమ్మపేట మెజిస్ట్రేట్ రిమాండ్

అశ్వరావుపేట, జూన్ 17:(ప్రజా వీక్షణం)




జల్సాలకు అలవాటు పడి, ఈజీ మనీ కోసం ట్రాక్టర్ విడిభాగాలు దొంగలిస్తున్న ముగ్గురు నిందితుల ముఠాను అశ్వరావుపేట పోలీసులు బుధవారం అరెస్ట్ చేశారు. వారి వద్ద నుండి చోరీకి గురైన ట్రాక్టర్ ట్రక్కుతో పాటు మరో ట్రైలర్, డబల్ బ్లేడ్ డిస్క్‌ను స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం... ఈ నెల 13వ తేదీన నారాయణపురం గ్రామంలో ట్రాక్టర్ ట్రైలర్ చోరీపై కేసు నమోదైంది. ఈ నేపథ్యంలో బుధవారం మధ్యాహ్నం అశ్వరావుపేట పరిధిలోని పాపిడిగూడెం రోడ్డు శివారులో పోలీసులు ముమ్మరంగా వాహన తనిఖీలు చేపట్టారు. ఆ సమయంలో అనుమానాస్పదంగా వచ్చిన ఒక ట్రాక్టర్‌ను ఆపి విచారించగా చోరీ గుట్టు రట్టయింది.

**నిందితుల వివరాలు:**

కట్టూరి సుందర బాబు (పి. అంకంపాలెం గ్రామం, జిలుగుమిల్లి మండలం, ఏలూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్), జక్కుల చిన్ని అలియాస్ నాగేశ్వరరావు (నారాయణపురం గ్రామం, అశ్వరావుపేట మండలం), నరదల ప్రసాద్ (నారాయణపురం గ్రామం, అశ్వరావుపేట మండలం)నిందితులు ముగ్గురూ గత కొంతకాలంగా జల్సాలకు అలవాటు పడ్డారు. ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కడానికి, సులభంగా డబ్బు సంపాదించడానికి ఒంటరిగా పార్క్ చేసి ఉన్న ట్రాక్టర్లను, వాటి విడిభాగాలను దొంగిలించడం ప్రారంభించారు. ఈ క్రమంలోనే నారాయణపురం గ్రామానికి చెందిన బత్తుల నాగేశ్వరరావుకు చెందిన ట్రాక్టర్ ట్రైలర్‌ను వీరు దొంగిలించారు. ఆ ట్రైలర్‌ను ఏపీలోని అంకంపాలెం గ్రామంలో గల ఒక పామాయిల్ తోటలో దాచిపెట్టారు. దాచిపెట్టిన ట్రైలర్‌ను సత్తుపల్లి పట్టణంలో ఎవరికైనా అమ్మేసి సొమ్ము చేసుకోవాలని నిందితులు ప్లాన్ చేశారు. ఈ రోజు తమ ట్రాక్టర్ ఇంజన్‌కు ఆ ట్రైలర్‌ను తగిలించుకొని అంకంపాలెం తోట నుండి అశ్వరావుపేట మీదుగా సత్తుపల్లికి తరలిస్తుండగా, పాపిడిగూడెం వద్ద పోలీసులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. పోలీసుల విచారణలో నిందితులు తమ నేరాన్ని అంగీకరించారు. ఈ ట్రైలర్‌తో పాటు గతంలో దొంగిలించిన మరో ట్రాక్టర్ ట్రైలర్‌ను, ఒక డబల్ బ్లేడ్ డిస్క్‌ను కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను దమ్మపేట మెజిస్ట్రేట్ ముందు హాజరుపరచగా, కోర్టు వారికి రిమాండ్ విధించినట్లు పోలీసులు తెలిపారు.



# అల్జీరియాపై మెస్సి హాట్రిక్ గోల్స్



ఫుట్‌బాల్ లెజెండ్ లియోనెల్ మెస్సి తన సుదీర్ఘ కెరీర్‌లో మరో అద్భుతమైన చాప్టర్ యాడ్ చేశాడు. డిఫెండింగ్ ఛాంపియన్ అర్జెంటీనాను లీడ్ చేస్తూ అల్జీరియాపై 3-0 తేడాతో ఘనవిజయం సాధించడంలో మెస్సి కీ రోల్ ప్లే చేశాడు. 38 ఏళ్ల వయసులో మెస్సి వరల్డ్ కప్ హిస్టరీలోనే ఫస్ట్ ఎవర్ హాట్రిక్ గోల్స్ సాధించి రికార్డు సృష్టించాడు. ఈ మ్యాచ్ లో ఫస్ట్ హాఫ్ లో ఒక గోల్ కొట్టిన మెస్సి, సెకండ్ హాఫ్ స్టార్ట్ అయిన కొద్దిసేపటికే సింపుల్ టాప్-ఇన్ తో రెండో గోల్ చేశాడు. ఆ తర్వాత 76వ నిమిషంలో తన ట్రేడ్‌మార్క్ స్టైల్లో మూడో గోల్ పూర్తి చేసి హాట్రిక్ నమోదు చేశాడు. దీంతో ఆరోహెడ్ స్టేడియంలో ఉన్న వేలాది మంది అర్జెంటీనా ఫ్యాన్స్ సంబరాల్లో మునిగిపోయారు. మెస్సి కెరీర్‌లో ఇది 61వ హాట్రిక్ కాగా అర్జెంటీనా తరపున 11వ హాట్రిక్ కావడం విశేషం. ఈ ట్రెబుల్ తో వరల్డ్ కప్‌లో వరుసగా ఐదు మ్యాచ్‌ల్లో గోల్స్ చేసిన ప్లేయర్‌గా మెస్సి నిలిచాడు. ఈ మ్యాజికల్ ఈవెనింగ్ మెస్సి లైఫ్ లో చాలా స్పెషల్ గా నిలిచిపోతుంది. మెస్సి 2006 లో జర్మనీ వేదికగా సెర్బియా, మోంటెనెగ్రోపై వరల్డ్ కప్ డెబ్యూ మ్యాచ్ ఆడి గోల్ కొట్టాడు. సరిగ్గా 20 ఏళ్ల తర్వాత అదే రోజున ఈ మైలురాయిని అందుకోవడం విశేషం. అర్జెంటీనా తరపున 200వ అప్పీయరెన్స్ ఇచ్చిన ఈ ఎనిమిది సార్లు బ్యాలన్ డి ఓర్ విన్నర్, పోర్చుగల్ స్టార్ క్రిస్టియానో రొనాల్డో తర్వాత ఐదు వేర్వేరు వరల్డ్ కప్ ఎడిషన్లలో గోల్స్ చేసిన సెకండ్ ప్లేయర్‌గా రికార్డుకెక్కాడు. ఈ హాట్రిక్ తో మెస్సి వరల్డ్ కప్ టోటల్ గోల్స్ సంఖ్య 16కు చేరింది. జర్మనీ లెజెండ్ మిరోస్లావ్ క్లోజ్ చాలా కాలంగా మెయింటైన్ చేస్తున్న ఆల్ టైమ్ గోల్ స్కోరింగ్ (16 గోల్స్) రికార్డును మెస్సి సమం చేశాడు. అర్జెంటీనా డిఫెన్స్ టైటిల్ రేసులో ఇంకా చాలా మ్యాచ్‌లు మిగిలి ఉండటంతో మెస్సి ఈ రికార్డును బ్రేక్ చేయడం చాలా ఈజీ అని అనిపిస్తోంది. మెస్సి సృష్టించిన విధ్వంసం వల్ల ఇతర ఫుట్‌బాల్ స్టార్స్ చేసిన అద్భుతాలు మరుగునపడిపోయాయి. ఫ్రాన్స్ ఫార్వర్డ్ ప్లేయర్ కిలియన్ ఎంబాపె సైతం సెనెగల్‌తో జరిగిన మ్యాచ్‌లో రెండు గోల్స్ చేసి తన టీమ్‌ను 3-1 తో గెలిపించాడు. ఎంబాపె వరల్డ్ కప్‌లో తన టోటల్ గోల్స్ సంఖ్యను 14కు చేర్చి వెస్ట్ జర్మనీ గ్రేట్ గెరార్డ్ ముల్లర్ సరసన ఫోర్త్ ప్లేస్ లో నిలిచాడు. ఇటు నార్వే స్టార్ ఎర్లింగ్ హాలాండ్ కూడా ఇరాక్‌తో జరిగిన మ్యాచ్‌లో రెండు గోల్స్ కొట్టి తన టీమ్‌కు 4-1 తో బిగ్ విక్టరీ అందించాడు. కానీ ఆ నైట్ మాత్రం కంప్లీట్‌గా అర్జెంటీనా ఐకాన్ మెస్సినే తన మాయతో హైజాక్ చేశాడు. అర్జెంటీనా టీమ్ కాన్సాస్ సిటీకి వచ్చినప్పటి నుంచి అక్కడ 'మెస్సి మేనియా' పీక్స్‌కు చేరింది. ఆరోహెడ్ స్టేడియం పరిసర ప్రాంతాలన్నీ మెస్సి ఫ్యాన్స్‌తో కిక్కిరిసిపోయాయి. ఐకానిక్ నంబర్ 10 జెర్సీలు వేసుకున్న వేలాది మంది ఫ్యాన్స్ నేషనల్ ఫుట్‌బాల్ లీగ్ కు హోమ్ గ్రౌండ్ అయిన ఈ స్టేడియాన్ని బ్లూ అండ్ వైట్ కలర్‌తో నింపేశారు. రోసారియో నుంచి వచ్చిన తమ హీరోను పొగుడుతూ పాటలు పాడుతూ స్టేడియంలో హోరెత్తించారు. అమెరికాలో మెస్సి క్రేజ్ ఏ రేంజ్ లో ఉందో ఈ మ్యాచ్ ప్రజెంటేషన్ స్పష్టం చేసింది.

## సెంచరీతో ఇషాన్ కిషన్ అరుదైన ఘనత!

టీమిండియా యువ బ్యాటర్ ఇషాన్ కిషన్ అరుదైన ఘనతను సాధించాడు. వన్డేల్లో అత్యంత వేగంగా 1000 పరుగుల మైలురాయి అందుకున్న ఆరో భారత బ్యాటర్‌గా నిలిచాడు. మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా అఫ్గానిస్థాన్‌తో బుధవారం లక్నో వేదికగా జరిగిన రెండో వన్డేలో సెంచరీ చేయడం ద్వారా ఇషాన్ కిషన్ ఈ ఫీట్ సాధించాడు. కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌తో కలిసి అద్వితీయమైన బ్యాటింగ్ చేసిన ఇషాన్ కిషన్ 71 బంతుల్లో 14 ఫోర్లు, 4 సిక్సర్ల సాయంతో సెంచరీ మార్క్ అందుకున్నాడు. ఇషాన్ కిషన్‌కు ఇది రెండో వన్డే శతకం. 79 బంతుల్లో 14 ఫోర్లు, 7 సిక్సర్ల సాయంతో 125 పరుగులు చేసి క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగాడు. శుభ్‌మన్ గిల్‌తో కలిసి మూడో వికెట్‌కు 224 పరుగులు జోడించాడు. అయితే ఈ మ్యాచ్‌లో ఇషాన్ కిషన్ తన 33వ పరుగుతో వన్డేల్లో 1000 పరుగుల మైలురాయి అందుకున్నాడు. ఈ మ్యాచ్‌కు ముందు అతను 28 మ్యాచ్‌ల్లో 967 పరుగులు చేశాడు. అయితే 966 బంతుల్లోనే ఇషాన్ కిషన్ 1000 పరుగులు చేయడం గమనార్హం. వన్డేల్లో అతి తక్కువ బంతుల్లో 1000 పరుగులు చేసిన భారత ఆటగాళ్ల జాబితాలో ఇషాన్ కిషన్ ఆరో స్థానంలో నిలిచాడు. ఈ జాబితాలో హార్దిక్ పాండ్యా, కేదార్ జాదవ్, కపిల్ దేవ్, శుభ్‌మన్ గిల్, ఎంఎస్ ధోనీ ఇషాన్ కిషన్ కంటే ముందు వరుసలో ఉన్నారు. ఇషాన్ కిషన్‌తో పాటు శుభ్‌మన్ గిల్ కూడా శతకంతో చెలరేగడంతో ఈ మ్యాచ్‌లో భారత్ భారీ స్కోర్ దిశగా దూసుకెళ్తోంది. వన్డేల్లో అఫ్గానిస్థాన్‌పై అత్యంత వేగంగా సెంచరీ నమోదు చేసిన మూడో బ్యాటర్‌గా కూడా ఇషాన్ కిషన్ నిలిచాడు. ఇయాన్ మోర్గాన్, రోహిత్ శర్మ మాత్రమే ఈ జాబితాలో ఇషాన్ కిషన్ కంటే ముందున్నాడు.

# అఫ్ఘాన్‌పై భారత్ భారీ స్కోరు..!

అఫ్ఘానిస్థాన్‌తో లక్నోలో జరుగుతున్న రెండో వన్డేలో భారత్ బ్యాటింగ్‌లో రెచ్చిపోయింది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (154), ఇషాన్ కిషన్ అద్భుత సెంచరీలతో కదంతొక్కడంతో టీమిండియా 49.5 ఓవర్లలో 402 పరుగుల భారీ స్కోరు సాధించింది. రోహిత్ శర్మ 48 పరుగులతో రాణించగా, యశస్వి జైస్వాల్ (4) నిరాశపరిచాడు. ఇషాన్ కిషన్ ఆఖరిలో టీ20 తరహాలో బ్యాటింగ్ చేసి సెంచరీ మార్క్‌ను అందుకున్నాడు. అఫ్ఘాన్ బౌలర్లలో నంగియాలై కరోటే 4 వికెట్లు పడగొట్టాడు. అఫ్ఘానిస్థాన్‌తో జరుగుతున్న రెండో వన్డేలో భారత్ భారీ స్కోరు చేసింది. లక్నో వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన అఫ్ఘానిస్థాన్ తొలుత బౌలింగ్ ఎంచుకుంది. దీంతో టీమిండియా ఫస్ట్ బ్యాటింగ్‌కు దిగింది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్, ఇషాన్ కిషన్ సెంచరీలతో భారత్.. భారీ స్కోరు చేసింది. 49.5 ఓవర్లలో 402 పరుగులకు ఆలౌట్ అయింది. రోహిత్ శర్మ 39 బంతుల్లో 48 రన్స్ చేసి సత్తాచాటాడు. రెగ్యులర్‌గా ఓపెనింగ్ స్థానంలో వచ్చే శుభ్‌మన్ గిల్.. తన ప్లేసును యశస్వి జైస్వాల్‌కు త్యాగం చేశాడు. అయితే జైశ్వాల్ మాత్రం తనకు అందివచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోలేకపోయాడు. 9 బంతుల్లో 4 రన్స్ మాత్రమే చేసి ఔట్ అయ్యాడు. వన్‌డౌన్‌లో క్రీజులోకి వచ్చిన కెప్టెన్ శుభ్‌మన్ గిల్ అదరగొట్టాడు. గత మ్యాచ్‌లో సెంచరీ చేసిన అతడు.. ఇవాళ్టి మ్యాచ్‌లోనూ శతక్కొట్టి వరుసగా రెండో సెంచరీని నమోదు చేశాడు. 110 బంతుల్లో 154 రన్స్ చేశాడు. రోహిత్ శర్మ (39 బంతుల్లో 48 రన్స్) క్రీజులో ఉన్నంత సేపు ధాటిగా ఆడాడు. రోహిత్ ఔట్ అయ్యాక వచ్చిన ఇషాన్ కిషన్.. మెరుపు బ్యాటింగ్‌తో అదరగొట్టాడు. హాఫ్ సెంచరీ చేసేవరకు సుమారు 100 స్ట్రైక్ రేట్‌తో రన్స్ చేసిన అతడు.. ఆ తర్వాత టీ20 క్రికెట్ తరహాలో రెచ్చిపోయాడు. ఏడా పెడా ఫోర్లు సిక్సర్లతో అదరగొట్టాడు.




# థర్డ్ అంపైర్ వివాదస్పద నిర్ణయం



ఇండియా ఏ, అఫ్గానిస్తాన్ ఏ జట్ల మధ్య జరిగిన ఐదో ట్రై-సిరీస్ వన్డే మ్యాచ్ ఒక బిగ్ కాంట్రవర్సీకి కేరాఫ్ అడ్రస్‌గా మారింది. టీమిండియా యంగ్ ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ అవుట్ విషయంలో థర్డ్ అంపైర్ ఇచ్చిన ఒక డెసిషన్ గ్రౌండ్‌లోనే కాకుండా సోషల్ మీడియాలో తీవ్ర దుమారం రేపింది. అఫ్గాన్ ప్లేయర్ పట్టిన క్యాచ్ క్లియర్‌గా ఉన్నట్లు రిప్లైస్ లో కనిపించినా, థర్డ్ అంపైర్ మాత్రం బ్యాటర్‌కు ఫేవర్ గా నిర్ణయం తీసుకున్నాడు. బాల్ గ్రౌండ్‌కు తగిలిందనే సాకుతో నాటౌట్ అని ప్రకటించడంతో అఫ్గాన్ టీమ్ షాక్‌కు గురైంది. ఈ ఇన్సిడెంట్ జరిగినప్పుడు వైభవ్ సూర్యవంశీ ఇంకా పరుగుల ఖాతా కూడా తెరవలేదు. అఫ్గాన్ ఫీల్డర్ క్యాచ్ అందుకోవడంతో తను అవుట్ అయ్యానని ఫిక్స్ అయిన వైభవ్, అప్పటికే పిచ్ వదిలి బౌండరీ లైన్ వరకు వెళ్లాడు. కానీ జెయింట్ స్క్రీన్ పై థర్డ్ అంపైర్ గ్రీన్ లైట్ (నాటౌట్) ఫ్లాష్ చేయడంతో మళ్లీ క్రీజులోకి వెనక్కి వచ్చాడు. బాల్ కొంత భాగం నేలకు తగిలిందని, అందుకే ఈ నిర్ణయం తీసుకున్నానని అంపైర్ చెప్పాడు. ఈ విచిత్రమైన డెసిషన్ చూసి మైండ్ బ్లాక్ అయిన అఫ్గానిస్తాన్ ఏ ప్లేయర్స్ ఆన్-ఫీల్డ్ అంపైర్ల దగ్గరకు వెళ్లి గట్టిగా ఆర్గ్యూ చేశారు. థర్డ్ అంపైర్ అసెస్‌మెంట్ అస్సలు ఫెయిర్‌గా లేదంటూ నెటిజన్లు సైతం సోషల్ మీడియాలో అంపైరింగ్ ప్రమాణాలపై ట్రోల్స్ స్టార్ట్ చేశారు. ఐపీఎల్ 2026 లో రాజస్థాన్ రాయల్స్ తరఫున 776 రన్స్ చేసి ఆరెంజ్ క్యాప్ గెలిచిన ఈ 15 ఏళ్ల వండర్ కిడ్, లంక టూర్‌లో మాత్రం దారుణంగా తడబడుతున్నాడు. అఫ్గాన్‌తో మ్యాచ్‌లో థర్డ్ అంపైర్ పుణ్యమా అని ఒక లైఫ్ లైన్ దక్కినా దాన్ని వైభవ్ సరిగ్గా యూజ్ చేసుకోలేకపోయాడు. టోటల్ గా రెండు సార్లు బతికిపోయిన ఈ యంగ్ బ్యాటర్, కేవలం 38 రన్స్ మాత్రమే చేసి పెవిలియన్ చేరాడు. ఫరీదూన్ దావూద్‌జాయ్ వేసిన బాల్‌ను మిస్‌హిట్ చేసి కవర్ పాయింట్ లో ఉన్న ఖాలిద్ తనివాల్‌కు సింపుల్ క్యాచ్ ఇచ్చి అవుట్ అయ్యాడు. ఐపీఎల్ లో వరల్డ్ బెస్ట్ బౌలర్లను ఊచకోత కోయడంతో వైభవ్ పై ఫ్యాన్స్ పెట్టుకున్న ఎక్స్‌పెక్టేషన్స్ నెక్స్ట్ లెవెల్ లో ఉన్నాయి. కానీ టి20 నుంచి వన్డే ఫార్మాట్ కు మారే క్రమంలో తను తీవ్ర ఒత్తిడిని ఫేస్ చేస్తున్నాడు. పైగా శ్రీలంక ఏ టీమ్‌తో జరిగిన లాస్ట్ మ్యాచ్ లో కాంట్రవర్షియల్ సూపర్ ఓవర్ ముగిసిన తర్వాత లంక ప్లేయర్ తో వైభవ్ ఫిజికల్ అల్ట్రికేషన్ (భౌతిక గొడవ) కు దిగాడు. ఆ మ్యాచ్ లో ఇండియా ఏ టీమ్ ఓడిపోగా, వైభవ్ ప్రవర్తనపై విమర్శలు వచ్చాయి. ఇప్పుడు మళ్లీ అఫ్గాన్ మ్యాచ్ లో అంపైర్ నిర్ణయంతో వైభవ్ వార్తల్లో నిలిచాడు. ఈ సిరీస్ లో వైభవ్ తన టాలెంట్ కు తగ్గట్లు ఆడలేకపోవడం టీమ్ మేనేజ్‌మెంట్‌ను కూడా టెన్షన్ పెడుతోంది.

# సెనెగల్‌పై ఫ్రాన్స్ ఘన విజయం

ఫిఫా వరల్డ్ కప్ 2026 గ్రూప్ దశలో భాగంగా న్యూజెర్సీ వేదికగా జరిగిన పోరులో ఫ్రాన్స్ 3-1 తేడాతో సెనెగల్‌పై ఘన విజయాన్ని నమోదు చేసింది. ఈ మ్యాచ్‌లో రెండు అద్భుతమైన గోల్స్‌తో మెరిసిన ఎంబాపె, జట్టును గెలిపించడమే కాకుండా ఫుట్‌బాల్ దిగ్గజాల రికార్డులను తిరగరాస్తూ సరికొత్త చరిత్ర సృష్టించాడు. ఫస్టాఫ్‌లో సెనెగల్ జట్టు ఫ్రాన్స్‌కు గట్టి సవాలు విసిరింది. కానీ, సెకండాఫ్‌లో ఎంబాపె వ్యూహంతో ఫ్రాన్స్‌ను విజయం వరించింది. సెనెగల్ జట్టు చాలా పక్కా ప్రణాళికతో బరిలోకి దిగింది. ఫ్రాన్స్ కెప్టెన్ కిలియన్ ఎంబాపెను కట్టడి చేయడమే లక్ష్యంగా ఆడింది. ఫలితంగా ఫస్టాఫ్ ముగిసేసరికి ఎంబాపె కేవలం 14 సార్లు మాత్రమే బంతిని తాకగలిగాడు. దీనితో మొదటి 45 నిమిషాల ఆట ఒక గోల్ నమోదు కాకుండానే ముగిసింది. ఇక సెకండాఫ్‌లో ఫ్రాన్స్ జట్టు పక్కా వ్యూహంతో మైదానంలోకి అడుగుపెట్టింది. ఎంబాపె ఒక్కసారిగా తన వేగాన్ని పెంచాడు. 66వ నిమిషంలో జూల్స్ కౌండే నుంచి అందిన ఒక అద్భుతమైన త్రూ-బాల్‌ను ఎంబాపె ఆధీనంలోకి తీసుకున్నాడు. అంతవరకు పెనాల్టీ బాక్స్‌లో బంతిని నియంత్రించడానికి ఇబ్బంది పడిన ఎంబాపె ఈసారి మాత్రం ఎలాంటి పొరపాటు చేయలేదు.



ప్రజావీక్షణం
దినపత్రిక




# ఆల్ఫా ట్రైలర్ విడుదల

యష్ రాజ్ ఫిల్మ్స్ ప్రతిష్ఠాత్మక స్పై యూనివర్స్ నుంచి వస్తున్న మోస్ట్ అవేటెడ్ చిత్రం 'ఆల్ఫా' అధికారిక ట్రైలర్ విడుదలై సోషల్ మీడియాలో సంచలనం సృష్టిస్తోంది. ఆలియా భట్, శర్వరీ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ స్పై యాక్షన్ థ్రిల్లర్‌కు శివ్ రావైల్ దర్శకత్వం వహించారు. బాబీ డియోల్, అనిల్ కపూర్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. 'ఆల్ఫా' చిత్రం వైఆర్ఎఫ్ స్పై యూనివర్స్‌లో వస్తున్న మొట్టమొదటి మహిళా ప్రధాన స్పై యాక్షన్ థ్రిల్లర్ కావడంతో భారీ అంచనాలు నెలకొన్నాయి. ట్రైలర్‌లో భారతదేశపు తదుపరి తరం సైనికులను తయారు చేసే రహస్య ప్రోగ్రామ్ 'ఆల్ఫా' చుట్టూ కథ తిరుగుతున్నట్లు చూపించారు. 'గొర్రెలా కాదు? తోడేలులా జీవించాలి' అనే పవర్‌ఫుల్ ట్యాగ్‌లైన్‌తో ట్రైలర్ ఆద్యంతం ఆకట్టుకుంటోంది. ఇక ట్రైలర్‌లో ఆలియా భట్ మునుపెన్నడూ చూడని యాక్షన్ అవతార్‌లో కనిపించారు. శర్వరీతో కలిసి భారీ యాక్షన్ సీక్వెన్స్‌లు, గూఢచర్యం, హెవీ కాంబాట్ ట్రైనింగ్ సన్నివేశాలు హైలైట్‌గా నిలిచాయి. 'ది రైల్వే మెన్' ఫేమ్ శివ్ రావైల్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తుండగా.. ఆదిత్య చోప్రా నిర్మాణంలో యష్ రాజ్ ఫిల్మ్స్ బ్యానర్‌పై రూపొందుతున్న ఈ చిత్రం 2026 జూలై 3న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.

# మా ఇంటి బంగారంలో సమంత పవర్‌ఫుల్ రోల్

టాలీవుడ్ నటి సమంప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'మా ఇంటి బంగారం' విడుదలకు ముందే బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టిస్తోంది. జూన్ 19న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానున్న ఈ యాక్షన్ డ్రామా, రిలీజ్‌కు ముందే పెట్టిన పెట్టుబడిని పూర్తిగా రికవరీ చేసుకొని లాభాల బాట పట్టింది. ఈ విషయాన్ని 'ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్' బ్యానర్‌పై చిత్ర నిర్మాత హిమాంక్ దువ్వూరు అధికారికంగా ప్రకటించారు. ఇండస్ట్రీ వర్గాల సమాచారం ప్రకారం.. ఈ సినిమాను రూ. 25 కోట్ల నుంచి రూ. 30 కోట్ల మధ్య బడ్జెట్‌తో నిర్మించారు. అయితే థియేట్రికల్, నాన్-థియేట్రికల్ (ఓటీటీ, శాటిలైట్) హక్కులకు మార్కెట్లో భారీ డిమాండ్ ఏర్పడటంతో, అన్ని డీల్స్ రిలీజ్ వారంలోనే విజయవంతంగా క్లోజ్ అయినట్లు తెలుస్తుంది. ఫలితంగా సినిమా విడుదలకు ముందే సేఫ్ జోన్‌లోకి వచ్చేసింది. ప్రస్తుత మార్కెట్‌లో ఒక మహిళా ప్రధాన తెలుగు చిత్రానికి ఇంతటి క్రేజ్ రావడం బలమైన కమర్షియల్ సిగ్నల్ అని చిత్ర బృందం పేర్కొంది. ఈ సందర్భంగా నిర్మాత హిమాంక్ దువ్వూరు మాట్లాడుతూ సినిమా స్క్రీన్‌పైకి రాకముందే పూర్తి పెట్టుబడిని రికవర్ చేయడం 'మా ఇంటి బంగారం'పై మార్కెట్‌కు ఉన్న నమ్మకానికి నిదర్శనం. సమంత పవర్‌ఫుల్ ప్రెజెన్స్, మా కథపై మేం పెట్టుకున్న నమ్మకం ఈ రోజు కమర్షియల్‌గా రిఫ్లెక్ట్ అవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. దర్శకురాలు నందిని రెడ్డి మాట్లాడుతూ సమంతతో 'జబర్దస్త్', 'ఓ బేబీ' తర్వాత నాకు ఇది మూడో సినిమా. నాపై నమ్మకంతో తనే ఈ ప్రాజెక్ట్‌ను నా దగ్గరకు తీసుకువచ్చింది. జూన్ 19న థియేటర్లలో మీరు సమంతను పది రెట్లు ఎక్కువ పవర్‌ఫుల్‌గా చూస్తారు. ఇది నా ప్రామిస్ అంటూ చెప్పకోచ్చింది. 2023లో వచ్చిన 'ఖుషి' చిత్రం తర్వాత సమంత పూర్తిస్థాయిలో వెండితెరపై కనిపించనున్న చిత్రమిదే. 2024లో వరుణ్ ధావన్‌తో కలిసి 'సిటాడెల్: హనీ బన్నీ' వెబ్ సిరీస్‌లో మెరిసిన ఆమె, 2025లో తన సొంత నిర్మాణంలో వచ్చిన 'శుభం' చిత్రంలో అతిథి పాత్రలో కనిపించారు. మళ్లీ మూడేళ్ల తర్వాత థియేటర్లలో ఆమె నటిస్తున్న లీడ్ రోల్ మూవీ కావడంతో అంచనాలు భారీగా ఉన్నాయి.ఇదిలావుంటే సమంత ప్రస్తుతం గర్భవతి అన్న వార్త ఇప్పడు అభిమానుల్లో ఆనందం నింపుతోంది. అయితే దీనిపై అటువైపు నుంచి స్పష్టత రావాల్సి ఉంది.







## లాయర్ పాత్రలో కీర్తి సురేశ్
## జులై 24న విడుదల కానున్న సత్తియవాన్ సావిత్రి

ప్రవీణ్ ఎస్. విజయ్ దర్శకత్వంలో, కథానాయిక కీర్తి సురేశ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న కోర్టు రూమ్ డ్రామా చిత్రం 'సత్తియవాన్ సావిత్రి' విడుదల తేదీ ఖరారైంది. జులై 24న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానుంది. ఈ విషయాన్ని కీర్తి తన ఇన్‌స్టా పోస్ట్‌లో వెల్లడించారు. ఈ సందర్భంగా పంచుకున్న పోస్టర్ సినిమాపై ఆసక్తిని పెంచుతోంది. ఇందులో కీర్తి సురేశ్ న్యాయవాదిగా ప్రత్యర్థిని సవాల్ చేస్తున్నట్లు కన్పించింది. ఈ పోస్టర్‌పై అభిమానులు స్పందిస్తూ ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. మరో పవర్‌ఫుల్ పాత్రలో కీర్తిని చూసేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నామంటూ కామెంట్లు పెట్టారు. ఈ చిత్రం గురించి దర్శకుడు ప్రవీణ్ ఎస్ విజయ్ ఇటీవల మాట్లాడుతూ.. 'న్యాయానికీ, చట్టానికీ మధ్య తేడా ఉంటుంది. తన భర్త కేసులో భాగమైన సావిత్రి అనే న్యాయవాది కథే ఈ చిత్రం. ఆమె న్యాయం కోసం పోరాడుతుంటే, ఆమె సీనియర్‌కు మాత్రం చట్టమే ముఖ్యం. పరిస్థితుల కారణంగా ఆమె తన సీనియర్‌తోనే తలపడాల్సి వస్తుంది' అని తెలిపారు. 'హార్ట్ బీట్' ఫేమ్ చారుకేశ్ ఇందులో కీర్తి భర్తగా నటిస్తున్నారు. ఇక కీర్తి తదుపరి ఓ భారీ బ్జడెట్ రొమాంటిక్ థ్రిల్లర్ కోసం ప్రముఖ దర్శకుడితో చర్చలు జరుపుతున్నారని తెలుస్తోంది.



# మరింత మెరుగ్గా సింగ్ గీతం గ్రాఫిక్స్

ప్రముఖ దిగ్గజ దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు దర్శకత్వంలో నాగ్ అశ్విన్ నిర్మించిన తాజా చిత్రం 'సింగ్ గీతం' జూన్ 12న థియేటర్లలో విడుదలైంది. ఈ సినిమా క్షి రిలీజ్‌లో కొన్ని కీలక మార్పులు చేసినట్లు నాగ్ అశ్విన్ తెలిపారు. ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు.'ఈ సినిమా ఓటీటీ వెర్షన్.. థియేటర్ వెర్షన్ కంటే భిన్నంగా ఉంటుంది' అని నాగ్‌అశ్విన్ వెల్లడించారు. నిర్మాణదశ చివర్లో ఎదురైన సవాళ్ల గురించి ఆయన ప్రస్తావిస్తూ.. క్లైమాక్స్‌లోని కంప్యూటర్ గ్రాఫిక్స్ ఇంకా మెరుగ్గా ఉండాల్సిందని అనిపించింది. డిజిటల్ విడుదలకు ముందు, గ్రాఫిక్స్‌ని మరింత మెరుగు పరచడానికి మా బృందం యోచిస్తోంది. ఈ చిత్రాన్ని కొన్ని దశాబ్దాల పాటు ప్రేక్షకులు డిజిటల్ వేదికగా ఆదరిస్తూనే ఉంటారు. అందుకే భవిష్యత్తు రోజులకు అనుగుణంగా సాంకేతిక మార్పులు చేయాలని భావించాం' అని పేర్కొన్నారు. ఈ మూవీకి దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందించారు. కథానాయకుడు విజయ్ దేవరకొండ అతిథి పాత్రలో మెరిశారు. ఈ చిత్ర డిజిటల్ హక్కులను ప్రముఖ ఓటీటీ వేదిక 'నెట్‌ఫ్లిక్స్'కి విక్రయించినట్లు సమాచారం. అయితే దీనిపై ఇంకా ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. ప్రస్తుతం ఈ సినిమాకి ప్రేక్షకుల నుంచి సానుకూల స్పందన లభిస్తోంది.

Printed & published owned by K.SRAVAN KUMAR. Printed Published RK PRINTING PRESS at 6-1-948 Boyawada Street Nalgonda.Pin : 508001. Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. RNI.NO.APTEL/2009/29433.(CELL ) 9866330400 prajaveekshanam@gmail.com